


2వ పేజీలో...

# ఆకాంక్షిత జిల్లా అభివృద్ధి లక్ష్యసాధనకు బ్యాంకర్లు సహకరించాలి

- డాక్టర్ ఏం పి తంగిరాల, అడిషనల్ సెక్రటరీ డి ఎఫ్ ఎస్, జి ఓ ఐ

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 18, డిసెంబర్ 2024 16 పేజీలు

# ప్రభుత్వ హాస్టళ్లు.. నరకానికి.. నకళ్లు

ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ హాస్టళ్లు, ఆశ్రమపాఠశాలలు కలిపి 30వేలకు పైగా విద్యార్థిని, విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ప్రధానంగా ఖమ్మం జిల్లాలో 52 ఎస్సీ సంక్షేమ హాస్టల్లో 4700 మంది, 11 బిసి హాస్టళ్లలో 1604 మంది, భద్రాచలం ఐటిడిఏ పరిధిలోని 50పైగా ఆశ్రమ పాఠశాలలు, 13 హాస్టళ్ల కలిపి 16వేల మంది విద్యార్థులు చదువుతున్నారు.అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 27 బిసి హాస్టళ్లలో 2100 మంది, 31 ఎస్సీ హాస్టళ్లలో 2511మంది, 10 మైనార్టీ హాస్టళ్లలో 2019 మంది విద్యనభ్యసిస్తున్నారు. ఏ హాస్టళ్లలో చూసిన సమస్యలకు నిలయాలుగా కేంద్రాలుగా ఉన్నాయి.కనిస వసతి సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులతో కలిసి కుక్కలు, పందికొక్కులు, ఎలుకలు, బొద్దింకలు సహజీవనం చేస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో ఆ మూగ జంతువులు విద్యార్థులను పండ్లతో కొరికి గాయపర్చడంతో

**దానవాయి గూడెం హాస్టళ్ల విద్యార్థినిపై ఎలుకల దాడి**



2 లో..





**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త :** అవును నిజం... మళ్ళీ అవును నిజం...నీ విన్నది నిజం నిజం..మనది ఒక బ్రతుకేనా.. కుక్కల వలే నక్కల వలే.. మనది ఒక బ్రతుకేనా...సందులలో పందులతో ఈ మాట అన్నది ఎవరి కాదో మహాకవి శ్రీశ్రీ ఆయన మాట అక్షరాలా సత్యంలా నిలుస్తున్నాయి. జిల్లాలోని ప్రభుత్వ హాస్టళ్లలో ఎలుకలు పందికొక్కులు, బొంధికలు, కుక్కలు పందులతో సహాజీవనం చేస్తూ చలికి గజ గజ వణికిపోతూ కప్పకోవడం కోసం దుప్పట్లు సైతం లేక అవస్థలుపడుతున్నారు. సోమవారం ఖమ్మం సమీపంలోని దానవాయిగూడెం బిసి గురుకుల బాలికల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఎస్.లక్ష్మీభవాని కీర్తి అనే బాలికకు ఏకంగా ఎలుకలు హాస్టళ్లలో జోరబడి 11సార్లు శరీరాన్ని కొరుక్కుతిన్నాయి. ఈ విష యాన్ని గురుకుల బాలికల పాఠశాలకు చెందిన సిబ్బంది దాచిపెట్టి ప్రైవేట్ హాస్పిటల్‌లో యాంటి రాబిడ్ ఇంజక్షన్‌తో పాటు, ఇతర ఇంజక్షన్లను వేయించటంతో ఆ బాలిక కాళ్లు చేతులు చచ్చుబడి పోవటంతో తల్లిదండ్రులు ఖమ్మంలోని మమత హాస్పిటల్‌లో చేర్పించారు. ఆ బాలిక కాళ్లు శరీరంపై ఎలుకలు కొరికిన గాయాలను చూసిన తోటి విద్యార్థులు భయకంపితులైపోతున్నారు. ఖమ్మం ముస్తఫానగర్‌కు చెందిన బాలిక కుటుంబం గురుకుల పాఠశాలలో విద్యాబోధన సక్రమంగా ఉంటుందనే ఆలోచనతో హాస్టల్లో చేర్పించగా ప్రస్తుతం బాలిక దయనీయ స్థితిని చూసి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు.



2వ పేజీలో...

# కార్పొరేషన్‌గా.. కొత్తగూడెం

**కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలతో పాటు నాలుగు మండలాల్లోని 35 పంచాయతీల విలీనం**

**ప్రతిపాదనలను పరిశీలిస్తున్న ప్రభుత్వం... త్వరలోనే ప్రకటన**

**అసెంబ్లీ సమావేశంలో కార్పోరేషన్‌పై మాట్లాడిన ఎమ్మెల్యే కూనంనేని**

**కొత్తగూడెం, డిసెంబర్ 17 - ప్రభాతవార్త:** రాష్ట్రంలో మరో నగరపాలక సంస్థ ఏర్పాటు కానున్నట్లు తెలిసింది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 13 కార్పొరే షన్లు ఉండగా.. కొత్తగూడెం పురపాలక సంస్థను నగర పాలక సంస్థగా మార్చా లని ప్రభుత్వం భావిస్తోంది. ఈ విషయాన్ని ఇప్పటికే స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రభుత్వానికి నివేదించారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను సర్కారు పరిశీలిస్తోంది. ప్రస్తుతం పుర పాలక సంస్థలుగా ఉన్న కొత్తగూడెం, పాల్వంచలోని 35 గ్రామ పంచాయతీలను కార్పొ రేషన్లో విలీనం చేసే అవకాశం ఉంది. అయితే ఈ కార్పోరేషన్ ఏర్పాటుకు 1/70 చట్టం అడ్డు వస్తుందని పలువురు తప్పుడు ప్రచారం చేస్తున్న నేపద్యంలో అసెంబ్లీ సాక్షిగా ఎమ్మెల్యే కూనంనేని ఈ అంశాన్ని

**ఇర్పా కుటుంబాల మధ్య పదవి పోరు**

**అబ్బాయి కొడుకుల మధ్య పోటాపోటీ**

**చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కోసం పైరవీలు**



16వ పేజీలో...

# మార్కెట్ పీఠంపై.. నువ్వా.. నేనా..



2వ పేజీలో...

# జీవనజ్యోతి యోజన, సురక్ష బీమా యోజన మధ్యతరగతి కుటుంబానికి గొప్పవరం

కేంద్ర ఎస్బిఐ ఆర్థిక శాఖ అడిషనల్ సెక్రెటరీ డాక్టర్ ఎంపీ తంగిరాల, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

# ప్రభుత్వ హాస్టళ్లు నరకానికి నకళ్లు

(మొదటి పేజీ తరువాయి..)

ఆస్పత్రి పాలవుతున్నారు. అసలే గజ గజ చలి వణికిస్తుంది. ఉదయం లేవాలంటే ఇబ్బంది రాత్రి పడుకోవాలంటే వణుకు ఇది ప్రభుత్వ హాస్టళ్లు, ఆశ్రమ పాఠశాలల్లో అవస్థల తీరు. విద్యార్థుల కోసం దుప్పట్లు, మంచాలు, రగ్గులు, సెటర్లు, కార్పెట్లు, వరుపులు, ఇలా అన్నివసతులు కల్పిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్న అవి అరకొరగా మాత్రమే అందుతున్నాయి. దీంతో విద్యార్థుల చదువులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అందులో చలికాలంలో హాస్టళ్లలో ఉండే విద్యార్థుల కష్టాలు,కన్నీళ్ల వర్ణనాతీతంగా ఉన్నాయి. ఎస్సీ,ఎస్టీ, బిసి, సంక్షేమశాఖలు, విద్యార్థుల కోసం తగు జాగ్రత్తలు తీసుకున్నామని చెబుతున్నా క్షేత్ర స్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉంది. కొన్ని హాస్టళ్లలో వార్డెన్లు, ప్రత్యేక చొరవ తీసుకొని విద్యార్థులను కాపాడకుంటే మరికొన్ని హాస్టళ్ల అసౌకర్యాలు కేంద్రంగా మారి అనారోగ్య భారీన పడుతున్నారు. విద్యార్థుల కోసం కొన్ని చోట్ల పంపిణీ చేసిన మంచాలు సరిపోవడం లేదు. దుప్పట్ల కొరత ఉంది. మరికొన్ని చోట్ల వేడి నీళ్ల స్నానం కోసం గ్రీజర్లు ఇచ్చారు. అది పూర్తిస్థాయిలో పనిచేయడం లేదు. దీంతో విద్యార్థులకు చలికాలంలో చలికి వణుకుతూ చన్నీళ్ల స్నానం చేస్తూ పాఠశాలలకు సరైన సమయంలో వెళ్లలేకపోతున్నారు. కొన్ని చోట్ల కనీస సౌకర్యాలు లేకపోవడం వంట శాలలు డస్ట్‌బిన్లుగా మారడంతో విద్యార్థులు అనారోగ్యపాలవుతున్నారు. ప్రహరీగోడలు కూడా కనీసం లేకపోవడం ఉన్న చోట వాటికి గేట్లు సక్రమంగా లేకపోవడంతో కుక్కలు, పందులతో కాలం వెళ్లదీస్తున్నారు. అనేక హాస్టళ్లలో మూగజీవాల భారీన పడిన విద్యార్థులు ఇంటికి వెళ్లి వైద్యం చేయించుకుంటున్నారు. దానవాయిగూడెం బిసి గురుకుల హాస్టళ్లలో బాలికపై ఎలుకలు అనేక సార్లు కరిచి బాధపర్చడంతో జిల్లాలోని విపక్షాలు సైతం ప్రభుత్వంపై భగ్గున మండిపడుతున్నారు. ఎలుకలు దాడికి గురై ఖమ్మం మమత హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న బాలికను సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యేసండ్ర వెంకట వీరయ్య పరామర్శించి బాలికను కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు సంధించారు. అలాగే రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సైతం హాస్టళ్లలో కనీస సౌకర్యాలు లేకపోవడం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని విమర్శించారు. ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితమైందని ఆచరణలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించలేకపోతుందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు కావాల్సిన కనీస సౌకర్యాలు కల్పించాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి.

# జీవనజ్యోతి యోజన, సురక్ష బీమా యోజన మధ్యతరగతి కుటుంబానికి గొప్పవరం

**చంద్రుగొండ ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి జన సురక్ష పథకాలు మధ్యతరగతి ప్రజలకు గొప్ప వరం లాంటిదని ఎస్బిఐ డిఎఫ్ఎస్ కేంద్ర ఆర్థిక శాఖ అడిషనల్ సెక్రెటరీ డాక్టర్ ఎంపీ తంగిరాల, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని లాక్ష్యా గార్డెన్ లో డిఆర్డిఏ, ఎస్బిఐ, సంయుక్త ఆధ్వర్యంలో ప్రధానమంత్రి జన సురక్ష పథకాల గురించి మండల ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎస్బిఐ స్టేట్ బ్యాంక్ కేంద్ర ఆర్థిక శాఖ అడిషనల్ సెక్రెటరీ డాక్టర్ ఎంపీ తంగిరాల, భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్బిఐ తెలంగాణ స్టేట్ కన్వీనర్ ప్రకాష్ చంద్ర బోరర్, ఎల్ హెచ్ ఓ హైదరాబాద్ ప్రశాంత్ కుమార్ బరియర్, డిఆర్డిఏ అడిషనల్ కలెక్టర్ విద్యా చందన్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖాతాదారులను, ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం 2019 జనవరిలో ప్రారంభించిన ప్రధానమంత్రి జన సురక్షణ యోజన పథకం ద్వారా ఎంతోమందికి లబ్ది చేకూరిందన్నారు. ఒకప్పుడు ప్రమాదంలో లేదా సాధారణంగా ఇంటి యజమాని చనిపోతే ఆ కుటుంబం ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులకు గురయ్యేవారని. దీంతో వారి ఇంట్లో ఉన్న పిల్లల చదువులకు, పెళ్లిళ్లకు, తీవ్ర ఇబ్బందులు పడే వారన్నారు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని ప్రధానమంత్రి మోడీ గొప్ప ఆలోచనతో ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, కార్యక్రమాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. 18 సంవత్సరాల నుంచి 70 సంవత్సరాలు వయసు కలిగిన వారు రూ 436 రూపాయలు జీవనజ్యోతి యోజన, అలాగే 18 నుండి 50 సంవత్సరాల లోపు వయసు గలవారు. రూ 25 రూపాయల సురక్ష బీమా యోజన, చేయించుకోవడం ద్వారా సాధారణ, అలాగే యాక్సిడెంటల్, మరణాలకు ఆ కుటుంబానికి రూ రెండు లక్షల రూపాయలు బీమాగా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ పథకానికి కేవలం రోజుకు వచ్చి ఒక రూపాయే ఖర్చవుతుందని. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే త్వరలోనే రైతులకు ఇచ్చే రుణాల వలే మత్స్యకారులకు పాడి పరిశ్రమలకు వ్యాపారులకు రుణాలను అందించే యోజనలో ఎస్బిఐ ప్రయత్నాలు చేస్తుందని దీని ద్వారా కూడా ప్రతి ఒక్కరికి ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు. అలాగే ఇటీవల జీవన్ జ్యోతి యోజన పథకం చేయించుకున్న ఇద్దరు వ్యక్తులు మృతి చెందగా ఆ రెండు కుటుంబాలకు రూ రెండు లక్షల రూపాయల చొప్పున బీమా చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ ఏవో వరంగల్ గన్ సాయి చొల్లంగి, ఎస్బిఐ రీజినల్ మేనేజర్ మిద్దెల సత్యనారాయణ, ఆర్బిఒ మేనేజర్ రాజాబాబు, బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు, తహసిల్దార్ బి సంధ్యారాణి, డిప్యూటీ తహశీల్దార్ ఎల్ ప్రసన్న, రెవెన్యూ ఇన్స్ స్పెక్టర్ ఎస్.కె అక్బర్ బాబా, కాంగ్రెస్ నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, ఫజల్ బక్షి, సారేపల్లి శేఖర్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# కార్పోరేషన్‌గా కొత్తగూడెం

(మొదటి పేజీ తరువాయి..)

లేవనెత్తడంతో చాలా వరకు ఒక క్లారిటీ వచ్చేసినట్లైంది. 1950 ప్రెసిడెన్షియల్ ఆర్డరుపై గతపాలకులకు, అధికారులకు సరైన అవగాహన లేకపోవడం, ఆర్డర్ అర్థంచేసుకోవడంలో లోపంవల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అదేవిధంగా పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికల నిర్వహణకు ఆటంకంగా మారడం, ఇలాంటి సాంకేతిక లోపాలను అధిగమించి కార్పొరేషన్ ఏర్పాటు, పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించాల్సివుంది. కార్పొరేషన్ ఏర్పాటుతో చాలా వరకు మేలు జరగనున్నట్లు తెలుస్తోంది.

**– నాలుగు మండలాల్లోని 35 పంచాయతీల విలీనం...**

కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీతో పాటు చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్, పాల్వంచ మండలాల్లోని 35 పంచాయతీలు కూడా విలీనం కానున్నాయి. చుంచుపల్లి మండలంలోని 3 ఇంక్లైన్, 4 ఇంక్లైన్, బాబు క్యాంప్, చుంచుపల్లి (పిటి), ధన్బాద్, గౌతంపూర్, ఎన్.నగర్ (బదావత్ తండా), నంద తండా, పెనుబల్లి, ప్రశాంతినగర్, రామాంజ నేయ కాలనీ, రుద్రంపూర్, వెంకటేశ్వరకాలనీ, విద్యానగర్ కాలనీ పంచాయతీలు, లక్ష్మీదేవిపల్లి మండలంలోని అశోక్ నగర్ కాలనీ, చాటకొండ (ఆర్), హమాలీకాలనీ, లక్ష్మీదేవిపల్లి, లోతువాగు, ప్రశాంత్ నగర్, సంజయ్ నగర్, సాతివారిగూడెం, శేషగిరినగర్, శ్రీనగర్ కాలనీ పంచాయతీలు, పాల్వంచ మండలంలోని బసవతారక కాలనీ, జగన్నాథ పురం, కేశవపురం, లక్ష్మీదేవిపల్లి (ఎస్), సుజాతానగర్ మండలంలోని 2 ఇంక్లైన్ (హెడ్ క్వార్టర్), కోమటిపల్లి, లక్ష్మీదేవిపల్లి తండా, నిమ్మలగూడెం, మంగపేట, నాయకుల గూడెం, సుజాతానగర్ పంచాయతీలు కార్పొరేషన్లో విలీనం కానున్నాయి.

**– కార్పోరేషన్‌లో 2,67,337 మంది జనాభా...**

ప్రస్తుతం కొత్తగూడెం మునిసిపాలిటీ పరిధిలో 97,337 మంది ఉండగా, పాల్వంచ పరిధిలో 89721 మంది నివసిస్తున్నారు. సుజాతానగర్ మండలంలోని ప్రతిపాదిత 7 పంచాయతీల పరిధిలో 11,124, చుంచుపల్లిలోని 14 పంచాయతీల పరిధిలో 41,860, లక్ష్మీదేవిపల్లి మండలంలోని 10 పంచాయతీల్లో 21,432, పాల్వంచలోని నాలుగు పంచాయతీల్లో 5,903 మంది నివసిస్తున్నారు. రెండు మునిసిపాలిటీలతో పాటు పంచాయతీలు కలిపితే మొత్తం జనాభా 2,67,337కి చేరుతుంది. కొత్తగా విలీనం కానున్న 35 పంచాయతీల్లో ఏడుగురు సర్పంచ్ల పదవీకాలం 28 నెలలు ఉండగా.. మిగతా 28 పంచాయతీల పదవీకాలం ఐదారు నెలల్లో ముగియనుంది. కార్పొరేషన్ ఏర్పాటుకు సంబంధించిన అన్ని అంశాలను ప్రభుత్వం పరిశీలిస్తోంది. జిల్లా కేంద్రంగా ఉన్న కొత్తగూడెంను నగర పాలక సంస్థగా ఉన్నతీకరించాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఇప్పటికే పలుమార్లు సీఎం రేవంత్ను కోరగా.. తప్పకుండా ఏర్పాటు చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో కొత్త కార్పొరే షన్ ఏర్పాటు విషయాన్ని త్వరలోనే సీఎం రేవంత్రెడ్డి ప్రకటించనున్నట్లు తెలిసింది.

**– అసెంబ్లీ సమావేశంలో కార్పోరేషన్‌పై మాట్లాడిన ఎమ్మెల్యే కూనంనేని**

కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు, పరిసర గ్రామాలను కలుపుతూ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్న తన ప్రతిపాదనపై ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు స్పీకరును కోరారు. మంగళవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లోకూనంనేని మాట్లాడుతూ... కొత్తగూడెం, పాల్వంచ, పరిసర గ్రామాలను కలుపుతూ కార్పొరేషన్ ఏర్పాటుపై వన్ ఆఫ్ సెవెంటీ చట్టం అడ్డుగా ఉందని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. 1950 ప్రెసిడెన్షియల్ ఆర్డరుపై గతపాలకులకు, అధికారులకు సరైన అవగాహన లేకపోవడం, ఆర్డర్ అర్థంచేసుకోవడంలో లోపంవల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని, అదేవిధంగా పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికల నిర్వహణకు ఆటంకంగా మారిందన్నారు. ఇలాంటి సాంకేతిక లోపాలను అధిగమించి కార్పొరేషన్ ఏర్పాటు, పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించాల్సివుందన్నారు. పాల్వంచ కేటీపీఎస్లో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని త్వరితగతిన ప్రారంభించాలని కోరుతున్నాన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు విషయమై పలుమార్లు జిల్లా మంత్రుల సహకారంతో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, కార్పొరేషన్ ఏర్పాటుతో పారిశ్రామిక ప్రాంతాలైన కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలతోపాటు పరిసర గ్రామాలు మరింత అభివృద్ధి సాధించేందుకు దోహదపడుతుందన్నారు.

# ఆకాంక్షిత జిల్లా అభివృద్ధి లక్ష్యసాధనకు బ్యాంకర్లు సహకరించాలి

**కొత్తగూడెం, డిసెంబర్ 17 – ప్రభాతవార్త:**

జిల్లా లో వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్య సాధనకు రుణాల అందించడంలో అన్ని బ్యాంకులు సహకరించాలని డాక్టర్ ఎం పి తంగిరాల అడిషనల్ సెక్రటరీ డి ఎఫ్ ఎస్, జి ఓ ఐ అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో నీతి అయోగ్ ఆకాంక్షిత జిల్లా కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకు అధికారులు, జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌తో కలిసి నిర్వహించారు. సమీక్ష సమావేశంలో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకాంక్షిత జిల్లా అభివృద్ధిలోభాగంగా విద్య, వైద్య ఆరోగ్యశాఖ, సంవర్ధక శాఖ, గ్రామీణాభివృద్ధి




సంస్థ, వ్యవసాయ శాఖ తదితర శాఖలలో జిల్లాలో చేపడుతున్న అన్ని కార్యక్రమాలను శాఖల వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కేంద్ర సభ్యులకు వివరించారు. జిల్లాలో నీటి కుంటలు, కెనాల్ బండ్ ప్లాంటేషన్, మునగ సాగు, మట్టితో ఇటుకల తయారీ వంటి కార్యక్రమాల గురించి కలెక్టర్ సభ్యులకు వివరించారు. ఎస్ఐడిబిఐ బ్యాంకు వారు ఎంఎస్ఎంఈలకు కంపారిజన్ బయో గ్యాస్ ప్లాంట్ కోసం కెనరా బ్యాంక్, తేనెటీగల పెంపకం, డ్రాగన్ ఫ్రూట్ సాగు, జీడి పంట వంటి పంటల విస్తరణ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, చిన్న తరహా పరిశ్రమలు, కమ్యూనిటీ పశువుల షెడ్లు తదితర అభివృద్ధి పనులు చేపట్టడానికి సహాయ సహకారం అందించాలని అడిషనల్ సెక్రెటరీ, డీఎఫ్ఓ వారిని కోరారు. ఆకాంక్షిత క్రమంలో భాగంగా ఏఎంసీ రిజిస్ట్రేషన్, ఆసుపత్రులలో డెలివరీ, ఇప్పుడే పుట్టిన శిశువులకు తల్లిపాలు తాగించడం వంటి తదితర అంశాలలో పురోగతిపై అడిషనల్ సెక్రెటరీ అధికారులను అభినందించారు. అనంతరం డాక్టర్ ఎం పి తంగిరాల అడిషనల్ సెక్రెటరీ డి ఎఫ్ ఎస్, జి ఓ ఐ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, పీఎం జనరల్ యోజన మరియు ముద్ర రుణాలు మంజూరు చేయాలన్నారు.జిల్లాలో ముద్ర లోన్ మంజూరు ఎందుకు తక్కువగా బ్యాంక్ అధికారులను అడిగారు.ఆర్థిక మద్దతు పథకాలకు సంబంధించి 100 శాతం లక్ష్యసాధనకు బ్యాంకర్లు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఆకాంక్షిత జిల్లా అభివృద్ధిలో భాగంగా జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, చిన్న తరహా పరిశ్రమలు స్థాపించాలని అన్నారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకంలో భాగంగా జిల్లాలో ప్రధానమంత్రి సురక్ష యోజన, అటల్ పెన్షన్ యోజన, పిఎం జనధన్ యోజన పథకాలను పంచాయతీ సెక్రటరీలు అత్యధిక లక్ష సాధన చేసిన పదిమందికి జనవరి 26 రిపబ్లిక్ డే రోజున సన్మానం జరుపాలన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ రెడ్డి, మరియు అన్ని బ్యాంకుల అధికారులు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## లగచర్ల ఘటనను నిరశిస్తూ బిఆర్ఎస్ నాయకుల నిరసన

### ప్రభుత్వానికి సద్బుద్ధి కల్పించాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతి



**ములకలపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త:** లగచర్ల గిరిజన దళిత రైతు కుటుంబాలపై జరుగుతున్న వేధింపులను నిరశిస్తూ మండల కేంద్రం ములకలపల్లిలో బిఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, నియోజకవర్గ ఇంచార్జి మెచ్చా నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ప్రభుత్వానికి జ్ఞానోదయం కల్పించాలని కోరుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతన్నలపై జరుగుతున్న అక్రమ అరెస్టులను, అణచివేతలను, లగచర్ల రైతులను వేధించడం, హింసించడం ఆపివేయాలని డిమాండ్ చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి ఆదాని కోసం, అల్లుడి కోసం బలవంతపు భూసేకరణ అడ్డుకున్న పాపానికి అధికార బలంతో రైతులపై అక్రమ కేసులు పెట్టి థర్డ్‌డిగ్రీ ప్రయోగించిన తీరు బాధాకరమని అన్నారు. వెంటనే రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేసి వారిని విడుదల చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మోరంపూడి అప్పారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు వాడె నాగరాజు, గడ్డం భవాని, బైటి రాజేష్, నాయకులు శనగపాటి సీతారాములు, సూరం పుల్లారావు, గడ్డం నతానియేల్, ఊరబెద్ది వెంకన్న, కర్ణాటి రమేష్, చెన్నకేశవులు, కందుకూరు సత్యనారాయణ, యాదగిరి, కుంజా వెంకటేష్, బజ్జూరి కృష్ణ, నాగేశ్వరరావు, సూర్యనారాయణ, కనకం సతీష్, రాములు, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## సబ్‌స్టేషన్ ఏర్పాటుకు స్థల పరిశీలన



**జూలూరుపాడు, డిసెంబర్ 17 - ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం గిరిజనులకు అటవీ భూమిలో ఇచ్చిన ఆర్‌వోఎఫ్‌లో ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్‌కు మూడు కిలో మీటర్ల దూరం అందుబాటులో ఉన్న భూముల్లో సోలార్ యూనిట్లను నెలకొల్పడంతో పాటు ఉత్పత్తి అయిన కరెంట్‌ను ప్రభుత్వం కొనుగోలు చేసి దాని పైకం చెల్లిస్తుంది. ఈ విషయం ఐటీడీఏ పీవో ఆదేశాల మేరకు మంగళవారం అటవీ, ఎలక్ట్రికల్, వ్యవసాయ, రెవెన్యూ మండల స్థాయి అధికారులు, సెక్రటరీ సూరారంతో కలిసి మునియాతండా, సూరారం గ్రామాల సమీపంలో భూములను పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. దీనికి కొంతమంది రైతులు సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఏఈ, ఏవో, ఆర్ఐ, సూరారం సెక్రటరీ సిబ్బంది హనుమంతు, ఎఫ్ఎస్‌వో నరసింహారావులు పాల్గొన్నారు.

## ప్రతిభను వెలికితీసేందుకే క్రీడలు

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 17 - ప్రభాతవార్త:** క్రీడాకారుల్లో వున్న ప్రతిభను వెలికితీసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తున్నదని రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సీఎం కప్ క్రీడల నిర్వహణలో భాగంగా కొత్తగూడెం రామచంద్ర కళాశాల ఆవరణలో మంగళవారం జరిగిన వాలీబాల్, మహిళల వాలీబాల్, చెస్ వంటి క్రీడలను కొత్వాల ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా క్రీడాకారుల్లో వున్న ప్రతిభను వెలికితీసేలా క్రీడలు నిర్వహించడం శుభపరిణామం అని అన్నారు. నేటి యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని, అంతర్జాతీయంగా ఎదిగి తమ సత్తా చాటాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రత్యేక క్రీడా యూనివర్సిటీ ఏర్పాటు చేయనున్నారని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా స్పోర్ట్స్ అధికారి పరంధామరెడ్డి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ బి. యుగంధర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వై వెంకటేశ్వర్లు, సెక్రటరీ రాజేంద్రప్రసాద్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ నరేష్, పీటీలు వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## సాతానిగూడెంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**కామేపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త** కామేపల్లి మండలం సాతానిగూడెం గ్రామంలో మండల పాస్టర్ల ఫెలోషిప్ అధ్యక్షులు దొడ్డిగర్ల ప్రభుదాసు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మా లపాటి సత్యనారాయణ హాజరయ్యారు.ఈ సంద ర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. సంఘస్తులకు , పాస్టర్ లకు సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. రాబోవు నూతన సంవత్సరం లో అందరూ సుఖ సంతోషాలు, పాడి పంటలతో, ఆయురారోగ్యాలతో ఉండి విధంగా ఆ ప్రభువు దీవించాలని ప్రార్థించారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం క్రైస్తవ సోదరులకు రక్షణ కల్పిస్తుందన్నారు. ప్రభుత్వం అందరికీ మేలు జరిగే విధంగా తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఈ వేడుకలలో సింగరేణి యూనియన్ నాయకులు బండారి నాగేశ్వరరావు, బాబు నాయక్, రెడియా, కోలా వెంకటేశ్వర్లు, రేగళ్ల శ్రీరామ్, ఎస్.కె. నె్రశను, బి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రక్షణను గాలికొదిలేశారు...

### - డబుల్‌బెడ్రూం గృహ సముదాయం సమీపంలో గల కాలువ కట్టపై ఇనుప కంచె రక్షణగా ఏర్పాటు చేయాలి

### - డబుల్ బెడ్రూం గృహ సముదాయ ప్రజలు



**కల్లూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త** కల్లూరులోని సాగర్‌కాలువ కట్ట వద్ద గత ఐదు సంవత్సరాల క్రితం డబల్ బెడ్‌రూమ్‌లు సుమారు 96 నిర్మించి ప్రజలకు పంపిణీ చేశారు. మంచినీటి సౌకర్యం, రోడ్డు ఏర్పాటు చేశారు. గత కలెక్టర్ విపి. గౌతమ్ కాలువ కట్టపై ఇనుప కంచె రక్షణగా ఏర్పాటు చేయాలని ఆదేశిస్తూ అధికారులకి నేరుగా తెలియపరిచారు. కాలువ వెంట ఉన్న 96 గృహాలు వారు అనునిత్యం రాకపోకలు కొనసాగిస్తుంటారు. ఆ సమయంలో జరగరాని ప్రమాదం జరిగి కాలువలో పడిపోతే ప్రమాదం జరిగి ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని ఆరోపిస్తున్నారు. కలెక్టర్ ఆదేశాలిచ్చి నేటికీ నాలుగు సంవత్సరాలు అయినా కూడా పంచాయతీ అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్ పట్టించుకోకుండా రక్షణను గాలికి వదిలేశారు. కుటుంబాల్లో క్రమ శిక్షణ తప్పి చిన్న వివాదాలు జరిగితే ఆగ్రహంకు గురై ఆత్మహత్యకు పాల్పడేందుకు నీటిలో దూకే అవకాశం ఉందని, వాహనాలు కూడా తిరుగుతూ ఉంటాయని అదుపు తప్పే అవకాశం ఉందని, ఆనాడు అధికారులు ఆలోచించి అధికారులకు తెలియపరిచినా రక్షణను గాలికొదిలేశారు. కల్లూరు టూ మధిర బ్రాంచి సాగర్ కాలువపై సుమారు అర కిలోమీటర్ మేరా ఇనుప కంచె ఏర్పాటు చేసి, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రమాదాలు కాకుండా పలు జాగ్రత్తలకు రక్షణ కంచ ఏర్పాటు చేయాలని స్థానిక డబుల్ బెడ్రూం వాసులు గ్రామ పంచాయితీ, మండల శాఖ అధికారులను కోరుతున్నారు. ఈ గృహ సముదాయంలో పేద, నిరుపేద వాసులు అవసరంగా ఉంటూ తమ అవసరాల కోసం, నిత్యవసరాల కోసం, అనేక పనుల కోసం మండల కేంద్రంలో వస్తూ పోతూ ఉంటారు. ఆ సమయంలో జరగరానిది జరిగితే ప్రాణహాని జరుగుతుందని డబుల్ బెడ్రూం వాసులు తెలుపుతున్నారు. కనుక కాలువ కట్టపై ఇనుప రక్షణ కంచెను ఏర్పాటు చేసి జరగబోయే ప్రమాదాన్ని నివారించాలని కల్లూరు మండల వాసులు, డబుల్ బెడ్రూం గృహ సముదాయ ప్రజలు ఎంపిడిఓ, గ్రామ పంచాయితీ ఈఓలను కోరుతున్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చేందుకు సిద్ధమైనట్లు వారు తెలిపారు. ఈ విషయమై ఎంపిడిఓను సంప్రదించి ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని ఈఓ నాగేశ్వరరావు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## నేడు సిపిఐ కౌన్సిల్ సభ్యుల సమావేశాన్ని జయప్రదం చేయండి ..

**బోనకల్, ప్రభాతవార్త,,** సిపిఐ బోనకల్ మండల కౌన్సిల్ సభ్యుల సంయుక్త సమావేశం 18వ తారీకు బుధవారం మండల పరిధిలోని చిరునోముల క్రాస్ రోడ్ వద్ద సిపిఐ నాయకులు గుంపుల జయరాజు ఇంటి వద్ద జరగనున్నదని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు తెలియజేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు , సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, బెజవాడ రవిబాబు, మందడపు రాణి లు పాల్గొననున్నారు. కావున మండలంలోని సిపిఐ కౌన్సిల్ సభ్యులు సకాలంలో హాజరై ఈ యొక్క సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## పాలేరు జలాశయంలో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం...

**కూసుమంచి, డిసెంబర్ 17 (ప్రభాతవార్త ):** పాలేరు జలాశయంలో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైనట్లు కూసుమంచి ఎస్ఐ నాగరాజు తెలిపారు. స్థానిక మత్స్యకారుడు బత్తుల ఉప్పయ్య ఇచ్చిన సమాచారంతో పంచాయతీ కార్యదర్శి దామోదర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం తాను విధుల్లో ఉండగా ఉదయం 10 గంటల సమయంలో పాలేరు గ్రామానికి చెందిన మత్స్యకారుడు బత్తుల ఉప్పయ్య పాలేరు జలాశయంలో ఒక గుర్తుతెలియని మహిళ మృతదేహం ఉందని సమాచారం ఇవ్వగా తాను అక్కడికి వెళ్లి చూడగా సుమారు 75 నుంచి 80 సంవత్సరాల మధ్య వయసు ఉన్న మృతదేహం కుళ్ళిపోయిన స్థితిలో గుర్తుపట్టడానికి వీలు లేకుండా నీటిపై తేలియాడుతూ కనిపించిందని తెలిపారు. వెంటనే బత్తుల ఉప్పయ్య మరికొందరు మత్స్యకారుల సహాయంతో మృతదేహాన్ని బయటకు తీయించానని తెలిపారు. తదుపరి విచారణ నిమిత్తం పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి



**కామేపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త :** కామేపల్లి మండలం పండితాపురం బండిపాడు ప్రధాన రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు.అందుకు సంబంధించిన వివరములు ఎస్సై బి.సాయి కుమార్ కథనం మేరకు ఇలా ఉన్నాయి.చత్తీస్ గడ్ రాష్ట్రానికి చెందిన శ్రీ జి 09 జేపి 5071 అనే బొలెరో ఫోర్స్ వాహనం ఖమ్మం నుండి డోర్నకల్ వెళ్తు టీఎస్ 03 యుఎ 74 27 డోర్నకల్ నుండి ఖమ్మం వస్తున్న ఆటోను పండితాపురం బండిపాడు ప్రధాన రహదారిపై ఢీ కొట్టిందని ఎస్ఐ తెలిపారు.ఈ ప్రమాదంలో మహబూబాబాద్ జిల్లా ఈదుల పూసపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ బానోత్ ప్రవీణ్ (30) అక్కడికక్కడే మృతి చెందాడు. బొలెరో ఫోర్స్ డ్రైవర్ పరారయ్యాడు.బాధిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయి కుమార్ తెలిపారు.

## సమగ్ర సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు అటెండెన్స్ సర్టిఫికెట్లు ఇవ్వాలి

**ఎర్రుపాలెం, డిసెంబర్ 17, ప్రభాతవార్త:** ఎర్రుపాలెం మండలంలో సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయ, ఉపాధ్యాయునీలు ఎంతో శ్రమించి సర్వేను విజయవంతం చేశారని వారికి అటెండెన్స్ సర్టిఫికెట్లు ఇవ్వాలని టీఎస్‌యుటీఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ ఉషాశారదాకు ఒక వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే సందర్భంగా ప్రభుత్వం విడుదల చేసిన గౌరవ వేతనం నిధులను వెంటనే చెల్లించాలని ఆ వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అనుమోలు కోటేశ్వరరావు, ఎన్.వెంకటేశ్వరరావు(ఎన్వీ), ఉపాధ్యక్షుడు కంచర్ల శ్రీనివాసరావు, కార్యదర్శి సుబ్బరామరాజు పాల్గొన్నారు.




## అనారోగ్యంతో ఆశ్రమ విద్యార్థి మృతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఉన్న గిరిజన బాలుర వసతి గృహంలో 7వ తరగతి చదువుతున్న బొౌర చరణ్ (13) అనే విద్యార్థి గత రెండు మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందాడు. మృతిచెందిన విద్యార్థి బొౌర చరణ్‌కు ఒంటిపై దద్దుర్లు రావడంతో పాఠశాల సిబ్బంది, బూర్గంపహాడ్‌లోని లక్ష్మీపురంలో ఉంటున్న కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. దీంతో కుటుంబసభ్యులు ఈ నెల 11వ తేదీన బొౌరా చరణ్‌ను ఇంటికి తీసుకుని వెళ్ళారు. అనంతరం చికిత్స నిమిత్తం ఖమ్మం తీసుకుని వెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ ఈ నెల 14వ తేదీన చరణ్ మృతిచెందాడు. తమ కళ్ళముందే ఆడుతూ, పాడుతూ తిరిగే తోటి విద్యార్థి మృతిచెందడంతో కొత్తపల్లి ఆశ్రమ పాఠశాలలో విషాధ ఛాయలు అలుముకున్నాయి.

## ఓటర్ నమోదుపై అవగాహన

బూర్గంపహాడ్ ,డిసెంబర్ 17,ప్రభాతవార్త:



గ్రామపంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అన్ని గ్రామాలలో బూత్ లెవల్ అధికారుల ద్వారా జరుగుతున్న స్పెషల్ సమ్మరీ ఓటర్ల నమోదు,సవరణ కార్యక్రమంలో భాగంగా బూర్గంపహాడ్ మండల పరిషత్ కార్యాలయం లో మంగళవారం ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు ఓటరు అవగాహన కార్యక్రమంలో ఐకెపి మహిళలతో రంగోలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జమలారెడ్డి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓటరు నమోదుపై అవగాహన కల్పించి గ్రామాలలో ప్రజలందరికీ ప్రత్యేక అవగాహన కల్పించాలని సూచించారు. ఎంపీఓ సునీల్ కుమార్ శర్మ, ఏపిఎం నాగర్జున, ఏపీఓ విజయలక్ష్మి, మండల పరిషత్ టైపిస్టు మాధవి, యూ డి సి రఘుకుమార్, ఐకెపి సీసీలు అరుణ, తులసి, లీలావతి, నిర్మల, రాంబాబు, పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, కంప్యూటర్ ఆపరేటర్లు సునీత, చంద్రిక, ఇతర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక ర్యాంపును కేటాయించాలి

చర్ల,డిసెంబర్ 17,( ప్రభాతవార్త ) :

గిరిజనుల ఆర్థిక అభివృద్ధి కోసం చీమలపాడు ఇసుక ర్యాంపును కేటాయించాలని శ్రీ సిరాజ్ మహిళా ఇసుక సొసైటీ కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు తెల్లం కౌసల్య ఇరుప అరుణకుమారి కోరారు. మంగళవారం మండల పరిధిలోని కొయ్యూరు గ్రామంలో మాజీ జెడ్పిటిసి సభ్యురాలు ఇర్పా శాంత స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇసుక రీచ్ లను ఏర్పాటు సొసైటీ లకు అప్పగించిందని అదే విధంగా గోదావరి నదిపై నిర్మిస్తున్న సీతమ్మ సాగర్ ప్రాజెక్టు క్రింద ఇసుక పూడికతీత నిర్వహణ బాధ్యతలను గిరిజనుల ఆర్థిక అభివృద్ధి కోసం కేటాయిస్తుండగా ఇది ఓర్వలేని కొంతమంది వ్యక్తులు తప్పుడు ప్రచారాలు చేస్తూ ఇసుక రీచ్ లను ఆపాలని ప్రయత్నం చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు.చీమలపాడు కు చెందిన శ్రీ సిరాజ్ ఇసుక ర్యాంపు సొసైటీ సభ్యులు 329 మంది కలిసి సొసైటీ గా ఏర్పడి ఇసుక ర్యాంపు నిర్వహించుకుంటూ ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రయత్నిస్తుండగా కొంతమంది తప్పుడు ప్రచారంతో అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. వందలాది కుటుంబాల జీవనోపాధికి ఉపయోగపడే ఛీమలపాడు ఇసుక ర్యాంపును అధికారులు వెంటనే సర్వే నిర్వహించి అనుమతులు మంజూరు చేయాలని కోరారు. కొయ్యురు, చీమలపాడు, రామానుజవరం, సుందరయ్య కాలనీలకు చెందిన గ్రామ పెద్దలుకోరం సాంబశివరావు, ఇరుప భద్రయ్య,కాకా కృష్ణారావు,పూనెం లింగయ్య, గోపి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్దీపకంను ఆచరణలో పెట్టాలి

**-విద్యార్థులకు ఇంగ్లీష్, గణితంలో సామర్థ్యాలు పెంచాలి**

**-దుమ్ముగూడెం మండలంలో పర్యటించిన ఐటిడిఏ పీవో రాహుల్**



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

జిపిఎస్ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు ఇంగ్లీష్, గణితంలో కనీస సామర్థ్యాలు లేకపోవడం వలన చదువులో వెనుకబడిపోవడం గమనించి వారి విద్యను బలోపేతం చేయడానికి ఉద్దీపకం వర్క్ బుక్స్ ను ప్రవేశపెట్టడం జరిగిందని, దానిని ఉపాధ్యాయులు విద్యార్థులపై సరిగా ఆచరణలో పెట్టడం లేదని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం దుమ్ముగూడెం మండలం లోని బండారు గూడెం, రేగుంట జిపిఎస్ పాఠశాలలను మరియు ఆర్లగూడెం ఏ హెచ్ ఎస్ బాలుర ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించి, ఎస్సీ ఆర్పి పనితీరును, ఉద్దీపకం వరకు బుక్స్ కు సంబంధించిన పాఠ్యాంశాలను విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నది, పిల్లలను అడిగి వారి చేత బోర్డుపై రాయించి ఒక్కొక్క విద్యార్థిని లేపి వర్క్ బుక్ లోని సారాంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడవ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న గిరిజన పిల్లలు ఇంగ్లీష్, గణితం చదవడం రాయడంలో వెనుకబడి పోతున్నందున గణితంలో గణిత ప్రాథమిక స్థాయి సంఖ్యల నుండి కూడికలు, తీసివేతలు, గుణకారాలు, బాగా హారాలు వాటికి సంబంధించిన కృత్యాలు, చిత్రాలతో విద్యార్థి పాఠశాలల్లో ఆనందంగా ఆహ్లాదంగా నేర్చుకొనుటకు అనుకూలంగా రూపొందించామని, ఇంగ్లీష్ మీడియంలో రూపొందించిన ఉద్దీపకములు విద్యార్థులు సొంతంగా తామంతట తామే వీటిలోని కృత్యాలు బొమ్మల ఆధారంగా చదువుకొని దానిలోని కృత్యాలను చేసే విధంగా రూపొందించడం జరిగిందని, విద్యార్థినీ విద్యార్థులు పాఠశాలల్లో నేర్చుకున్నదే గాక తదుపరి ఇంటి వద్ద ప్రాక్టీస్ చేసుకోవడానికి అనుగుణంగా ఈ వర్క్ బుక్ ను తయారు చేయడం జరిగిందని, ప్రస్తుతం ఈ పాఠశాలల్లో ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలను పిల్లలకు అర్థమయ్యే విధంగా బోధించడం లేదని, సంబంధిత ఉపాధ్యాయులు పిల్లల చేత పుస్తకములోని కృత్యాలను తెలియజేసి బోర్డుపై రాయించి పిల్లల చేత చెప్పించాలని అన్నారు. ఎస్ సి ఆర్ పి పనితీరు మెరుగుపరచుకోనీ ప్రతిరోజు తన పరిధిలోని పాఠశాలలను పర్యవేక్షించి ఉపాధ్యాయులకు ఉద్దీపకము వర్క్ బుక్ సంబంధించిన కృత్యాలు పిల్లల చేత చేయిస్తున్నది లేనిది చూడాలని అన్నారు. రేగుంట పాఠశాల ఉపాధ్యాయురాలు వసంత అనాధికారిక సెలవు పై వెళ్ళినందున మరియు వెంకన్న, సత్తెమ్మ టీచింగ్ డైరీ నిర్వహణ సరిగా లేనందున శోకజ్ నోటీసులు జారీ చేయాలని ఏసీఎమ్ఓ రమణయ్యకు ఆదేశించారు. అనంతరం ఆర్లగూడెం ఏ హెచ్ ఎస్ పాఠశాలలు సందర్శించి వేదిక్ మెస్ తరగతిని పరిశీలించారు. గణితం సబ్జెక్టు పై భయాన్ని పోగొట్టడానికి వేదిక్ మాథ్స్ ప్రత్యేకంగా ప్రవేశపెట్టడం జరిగిందని, పిల్లలు తప్పనిసరిగా లెక్కలు ఎలా చేస్తున్నది సంబంధిత టీచర్ గమనిస్తూ ఉండాలని పిల్లలు క్లాసులో నేర్చుకున్నదే గాక ఇంటికిపోయి ప్రాక్టికల్ గా చేయాలని అన్నారు. నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం తప్పనిసరిగా పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ నుండి డిన్నర్ వరకు వేడిగా ఉన్నప్పుడే పిల్లలకు పెట్టాలని, హెచ్ఎం వార్డెన్ ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని, మెనూ సరిగా అమలు చేయకపోతే సంబంధిత హెచ్ఎం, వార్డెన్లకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సోమశేఖర్, ఎస్ సి ఆర్ పి రామారావు మరియు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి భక్తులకు మ్యూజియం గురించి తెలిసేలా ప్రచారం

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :

శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానమునకు వచ్చే భక్తులు స్వామివారి దర్శనం చేసుకుని నేరుగా ట్రైబల్ మ్యూజియంను సందర్శించుకునే విధంగా అందరి సహకారం తీసుకొని ముమ్మరంగా ప్రచారం గావించి అత్యధికంగా పర్యాటకులు వచ్చేలా సన్నాహాలు చేస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను ఆయన సందర్శించి మ్యూజియం సుందరీ కరణ కోసం జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతతరం ఇండ్ల నిర్మాణం మరియు గుడిసెలు, వారి యొక్క కల్చర్, ఆదివాసి వంటకాలు టూరిస్టులకు కనువిందు కలిగేలా చేపడుతున్న పనులు ముగింపు దశకు వచ్చాయని, ఈ మ్యూజియంను చూపరులకు ఆకర్షించే విధంగా డిజైనింగ్, మ్యూజియం ఎంట్రెన్స్ నుండి చుట్టుపక్కల మొత్తం సోలార్ లైట్లతో విద్యుత్ కాంతులు వెదజల్లేలా ఏర్పాట్లు చేస్తున్నామని, ఉదయం నుండి సాయంత్రం వరకు ఆదివాసి గిరిజనులకు సంబంధించిన వంటకాలు మరియు పిల్లలు పెద్దలు సరదాగా గడపడానికి ఆట స్థలాలు బోటింగ్ షికారు విలువిద్య క్రీడలకు సంబంధించిన ఏర్పాట్లు చేసి రాత్రిపూట గిరిజన సంస్కృతి సంప్రదాయాలకు సంబంధించిన కల్చరల్ ప్రోగ్రామ్స్ ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు కనుమరుగు కాకుండా నేటితరం గిరిజన యువతరానికి తెలియజేయడం కోసం మరియు ఆదివాసి గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు ఖండాంతరాలకు వ్యాపించడానికి ఈ మ్యూజియం నెలకొల్పడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎఫ్డిసి ఉదయ్ కుమార్ ఏసీఎంఓ రమణయ్య, ఐటిసి జిఎం చంగల్ రావు, జేడీఎం హరికృష్ణ, జిపిఈఓ శ్రీనివాసరావు, ట్రైబల్ మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



## లగచర్ల గిరిజన రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి

**-నిరసనగా అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ వినతి**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా లగచర్ల భూసేకరణ బాధితులకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో లగచర్ల రైతాంగానికి న్యాయం చేయాలని రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ భద్రాచలం మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ ఫార్మాసిటీ కోసం హైదరాబాద్ శివారు ప్రాంతంలో కేసీఆర్ ప్రభుత్వంలో 14000 ఎకరాలు సేకరించి పెడితే ఇప్పుడు అది కుదరదని గిరిజన రైతాంగం సాగు చేసుకుంటున్నా భూములపై కొడంగల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సొంత ఫార్మసిటీ కోసం రైతుల వద్ద బలవంతంగా భూములు లాక్కుని ప్రయత్నాన్ని వ్యతిరేకించి భూములు కాపాడుకున్న రైతాంగానికి బిఆర్ఎస్ అండగా ఉందని తెలియజేశారు. వారిపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని సంగారెడ్డి జిల్లా జైల్లో ఉన్న రైతులను తక్షణమే విడుదల చేయాలని గిరిజన పేద రైతాంగం పట్ల ప్రభుత్వం నిరంకుశ వైఖరి నశించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ కో.కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, మండల పార్టీ నాయకులు కొల్లం జయ ప్రేమ్ కుమార్, కోలా మండల నాయకులు అయినాల రామకృష్ణ ,గుంజ ఏడుకొండలు, బత్తుల నరసింహులు, సోషల్ మీడియా అధ్యక్షులు ఇమంది నాగేశ్వరరావు, గుంజ బాబు ,రాఘవ ,సోము దాసు ,రాసాల శివ, డానియల్ ప్రదీప్, బద్ది బాబి ,సలోమి ,ప్రియాంక రాణి తదితరులు ఉన్నారు.



# లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలి

**చంద్రుగొండ ప్రభాతవార్త**

మ భూములను కాపాడుకోవడం కోసం అధికారులపై తిరగబడ్డ రైతులపై అక్రమంగా కేసులు బనాయించి. వారిపైన థర్డ్ డిగ్రీ ఉపయోగించి జైల్లో నిర్బంధించిన రైతులను వెంటనే విడుదల చేయాలని మంగళవారం మండల కేంద్రంలో ఉన్న బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు వినతి పత్రం అందజేసి వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ... రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీ రామారావు, నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆదేశాల మేరకు లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి వెంటనే రైతులను విడుదల చేయాలని మండల కేంద్రంలో ఉన్న బిఆర్ అంబేద్కర్



విగ్రహానికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. తమ పొలాలను కాపాడుకోవడం కోసం అహర్నిశలు కష్టపడుతూ ఆ పంట పొలాలు అభివృద్ధి పేరుతో లాక్కోవాలని చూసిన అధికారులపై తిరగబడినందుకు అక్రమ కేసులు బనాయించడమే కాకుండా థర్డ్ డిగ్రీ ఉపయోగించి విచక్షణారహితంగా జైల్లో బంధించారని. అలాగే రైతులనే కనీస కనికరం లేకుండా ఉగ్రవాదులకు వేసినట్లుగా రైతులకు బేడీలు వేసి హాస్పటల్ కి తీసుకురావడం సభ్య సమాజం సిగ్గుపడేలా ఉందన్నారు. దీనిని బిఆర్ఎస్ పార్టీ తరవున తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. వెంటనే జైలు నుంచి రైతులను విడుదల చేసి అక్రమ కేసులను ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు దారా వెంకటేశ్వరరావు, సంగొండి రాఘవులు, గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షులు సూర వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు మేడా మోహన్ రావు, మండల నాయకులు నరుకుల్ల వాసు, కేలోతు శ్రీనివాస్ నాయక్, పొండ్ల అంజనరావు, పోశం హనుమంతరావు, వంకాయలపాటి బాబురావు, భూపతి శీను, భూపతి రమేష్, అబ్బాస్ అలీ, చోటు, గద్దల విజయ్, నాగరాజు, స్థానిక మల్లేష్, ఉగ్గం శ్రీను పాల్గొన్నారు.

# నేడే ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు

**చంద్రుగొండ ప్రభాతవార్త**

చంద్రుగొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రారంభించబోతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహశీల్దార్ బి సంధ్యారాణి మండల రైతులతో కలిసి సందర్శించారు. వ్యవసాయ మార్కెట్ నిర్మించి ఏళ్ళు గడుస్తున్న మార్కెట్ లో ఎలాంటి అవరాలు, ధాన్యం, పత్తి, కొనుగోలు చేపట్టకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే విషయాన్ని స్థానిక మండల కాంగ్రెస్ నేతలు మాలోత్ భోజ్యా నాయక్, కీసరి కిరణ్ రెడ్డి, ఫజల్ బక్షి, తదితరులు శాసనసభ్యులు జారే ఆదినారాయణ, దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రైతుల సమస్యను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కోరారు. వెంటనే స్పందించిన కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఇదే విషయాన్ని తహశీల్దార్ కు తెలియజేయగా మంగళవారం తహశీల్దార్ బి సంధ్యారాణి స్థానిక రైతులు, కాంగ్రెస్ నేతలతో కలిసి మార్కెట్ యార్డ్ ని సందర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేయబోతున్నామని దీనిని రైతులందరూ



సద్వినియోగం చేసుకొని తమ ధాన్యాన్ని వ్యవసాయం మార్కెట్టుకు తరలించి విక్రయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ సూపర్వైజర్ హిమాయత్ హుస్సేన్, సిబ్బంది శ్రీను, అశోక్, మండల కాంగ్రెస్ నాయకులు మాలోత్ భోజ్యా నాయక్, నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి, సారేపల్లి శేఖర్, ఏలూరు ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల కోసం నిరంతరం ఏఐటీయూసీ పోరాడుతుంది

**జూలూరుపాడు, - ప్రభాతవార్త:**

జూలూరుపాడుఉప మార్కెట్ యార్డులో, కనీస సౌకర్యాలు లేక హమాలీలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, అన్నారు మంగళవారం జూలూరుపాడు మార్కెట్ యార్డ్ ను ఏఐటీయూసీ బృందం సందర్శించింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఉపమార్కెట్ నుంచి వచ్చే ఆదాయం ఖమ్మం జిల్లాకు వెళ్లే పరిస్థితి వలన, హమాలీలకు సౌకర్యాలు కల్పించడంలో మార్కెట్ యంత్రాంగం వైఫల్యం చెందిందని కార్మికులకు



సమగ్ర చట్టం ద్వారా ప్రమాదవశాత్తు ప్రమాదం జరిగితే 10 లక్షలు వరకు చెల్లించాలని, కార్మికులకు సంవత్సరానికి రెండు జతల బట్టలు ఇవ్వాలని , డిమాండ్ చేశారు మార్కెట్ యార్డ్ కోసం జిల్లా మంత్రులు స్థానిక శాసనసభ్యులు చొరవ చూపి తక్షణమే మార్కెట్ యార్డ్ ను ఏర్పాటు చేయాలని, కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి జక్కుల రాములు ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఖ నాగుల్ మీరా, ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు, ఖ చాంద్ పాషా, గార్లపాటి శివకృష్ణ,ఏఐటీయూసీ నాయకులు పత్తిపాటి మహేష్, పత్తి మార్కెట్ మేస్త్రీలు, పోతురాజు బోడయ్య, మంద నరసింహారావు, పప్పులజాన్, పండు గతం బాబురావు మందా లక్ష్మీనారాయణ, ఇల్లంగి సుందర్రావు నరసింహారావు చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు

# ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలి

**జూలూరుపాడు, - ప్రభాతవార్త:**

మండలంలోని వల్లోజ్ రమేష్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ కే ఉమర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు 6 గ్యారంటీలను అమలు చేస్తామని పేద వాళ్ళందరికీ ఎవరి స్థలంలో వాళ్లకు ఇళ్ల స్థలాలు ఇండ్లు ఇస్తామని ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఎన్ని కష్టాలు ఎదురైనా నెరవేరుస్తామని రైతులకు రెండు లక్షల రుణమాఫీని చేస్తామని చెప్పిన ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన ప్రజ...లలో అవనమ్మకం ఏర్పడుతుందని ప్రజా వ్యతిరేకత ఏర్పడక ముందు ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని సిపిఎంఎల్ న్యూ




డెమోక్రసీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఉంది గత ప్రభుత్వం అవలంబించినట్లు చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదని పంచాయతీ ఎన్నికలు దగ్గర పడుతున్న పరిస్థితుల్లో ప్రభుత్వం చేయకపోతే తగిన గుణపాఠం చెబుతారని అందుకని వెంటనే ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని ప్రజలకు పక్కా గృహాలు పెన్షన్లు రేషన్ కార్డులు అన్ని ప్రభుత్వం వెంటనే ప్రజలకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కల్తి నరసింహారావు జాటోత్ నరసింహ బత్తుల గోపి జావాది నరసింహారావు కే నరసింహ రావు కల్తీ సురేష్ ఏనుగు సీతయ్య తెల్లం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## యాసంగి రైతులకు సబ్సిడీపై ఆర్ఎన్ ఆర్ వరిరకం



**అల్లపల్లి డిసెంబర్ 17 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో స్థానిక రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఏ డి ఏ తాతారావు వ్యవసాయ అధికారి అనిల్ ఆధ్వర్యంలో మంగళవారం యాసంగి రైతులకు వరి ధాన్యాన్ని యాసంగి పంటగా వేయడానికి ఆర్ఎన్ఆర్ 150 48 అనే స్వల్పకాలిక వరి రకాన్ని ఎకరానికి 15 కిలోలు చొప్పున ఇవ్వడం జరిగిందని ఈ ఒడ్లు నారు పోసిన 25 రోజులు నాటు పెట్టే విధంగా చూడాలని వారు రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కె.వి.కె కోఆర్డినేటర్ మరియు సైన్టిస్టులు వంశీ విజయ్ లు తదితరులు పాల్గొన్నారు

## గొత్తికోయ గ్రామాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ

## 35 కుటుంబాలకు ఉచిత వైద్య శిబిరం



**అల్లపల్లి డిసెంబర్ 17 ప్రభాత వార్త**

జిల్లా కేంద్రంలో మారుమూల అల్లపల్లి మండలంలో అడవిరామారం గొత్తి కోయ గ్రామాన్ని ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు డి.ఎస్.పి చంద్రభాను మంగళవారం సందర్శించారు. అనంతరం గొత్తికోయ ఆదివాసులతో మమేకమై వారికి డాక్టర్ సంఘమిత్ర ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు చేయించి ఉచిత మందులు పంపిణీ చేశారు. అనంతరం వారికి నిత్యవసర వస్తువులు దుప్పట్లు సోలార్ లైట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే నిషేధిత మావోయిస్టులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించకూడదని మావోయిస్టు మనుగడ లేక మావోయిస్టు పార్టీ దిక్కుతోచని స్థితిలో పడిపోయిందని వారికి ఎలాంటి సహాయ సహకారాలు చేయకూడదని అలాంటి వాళ్ళు కనపడితే తక్షణమే మాకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సిఐ సురేష్ గుండాల సీఐ రవీందర్ ఎస్సైలు రాజమౌళి రతీష్ శ్రీకాంత్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధర్నాకు అనుమతి ఇచ్చి అరెస్టు చేయడం అమానుషం

**ములకలపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త:**

అనుమతి తీసుకొని హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులను అరెస్టు చేయడం అమానుషమని ఏఐటియుసి మండల కార్యదర్శి ఎస్కె జబ్బార్ అన్నారు. మంగళవారం వ జగన్నాధపురం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై అన్నికార్మిక సంఘాల జెఎసి నాయకులు సిటీ పోలీస్ కమిషనర్కి ఇందిరాపార్క్ వద్ద ధర్నాకు అనుమతి కోరగా అనుమతి ఇచ్చిన పోలీస్లు నేడు ధర్నా చేస్తున్న వారిని అరెస్టు చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై మీరెన్ని అడ్డంకులు సృష్టించినా రాబోయే రోజులలో నిరవధిక సమ్మెకు జెఏసి తరపున పిలుపునిస్తామని హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రాకముందు ఒకమాట అధికారం వచ్చినాక ఒక మాట మాట్లాడటం సరైనది కాదని వెంటనే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, ఈ కార్యక్రమంలో కోర్స పొట్టి కనకం, చెన్నయ్య, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పోరేషన్ ఏర్పాటు ప్రక్రియ వేగవంతం చేయాలి

కొత్తగూడెం, డిసెంబర్ 17 - ప్రభాతవార్త:

కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు, పరిసర గ్రామాలను కలుపుతూ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్న తన ప్రతిపాదనపై ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు స్పీకరును కోరారు. మంగళవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లోకూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం, పాల్వంచ, పరిసర గ్రామాలను కలుపుతూ కార్పొరేషన్ ఏర్పాటుపై వన్ ఆఫ్ సెవెంటీ చట్టం అడ్డుగా ఉందని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు.



1950 ప్రెసిడెన్షియల్ ఆర్డరుపై గతపాలకులకు, అధికారులకు సరైన అవగాహన లేకపోవడం, ఆర్డర్ అర్థంచేసుకోవడంలో లోపంవల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని, అదేవిధంగా పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికల నిర్వహణకు ఆటంకంగా మారిందన్నారు. ఇలాంటి సాంకేతిక లోపాలను అధిగమించి కార్పొరేషన్ ఏర్పాటు, పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించాల్సి వుందన్నారు. పాల్వంచ కేటీపీఎస్లో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని త్వరితగతిన ప్రారంభించాలని కోరుతున్నానన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు విషయమై పలుమార్లు జిల్లా మంత్రుల సహకారంతో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, కార్పొరేషన్ ఏర్పాటుతో పారిశ్రామిక ప్రాంతాలైన కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలతోపాటు పరిసర గ్రామాలు మరింత అభివృద్ధి సాధించేందుకు దోహదపడుతుందన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల సమితి ఆధ్వర్యంలో ఉద్యమకారులకు సన్మానం

కొత్తగూడెం టౌన్, - ప్రభాతవార్త:

1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారుల సమితి తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ అధ్యక్షులు డా.బీమల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ప్రధాన కార్యదర్శి కెజిఎస్ మాథ్యూస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులకు సన్మాన కార్యక్రమాన్ని కొత్తగూడెం చిల్డ్రన్స్ పార్క్ వద్ద ఘనంగా నిర్వహించారు. కెజిఎస్ మాథ్యూస్ ఉద్యమకారులను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించి ప్రశంస పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1969 నుంచి ప్రత్యక్షంగా ఉద్యమంలో ఉన్నానని, పోరాటాల ఫలితమే తెలంగాణ సాధించామని తెలిపారు. తొలి దశ, మలిదశ ఉద్యమకారులను గత ప్రభుత్వం పట్టించుకోలేదని, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం



దృష్టికి సమస్యలను తీసుకెళ్లామని త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు అన్నారు. ముఖ్యంగా ఉద్యమకారులకు 250 గజాల స్థలాన్ని, 25 వేల పెన్షన్, రైలు బస్సు సర్వీస్ లో 50 రాయితీని ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈనెల 21న హైదరాబాద్ సుందరయ్య భవన్లో సభ నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ఈ సభకు ఉద్యమకారులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కామేశ్వరరావు, బ్రహ్మయ్య , శైలేందర్, కొమరయ్య, పి.రామచందర్, జి.లక్ష్మీనారాయణ, ఏ.రాజయ్య, అప్పల రామస్వామి, రఘు రాములు, సర్వోత్తమరావు తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.

# లగచర్ల బాధితులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది : మాజీ మంత్రి వనమా

కొత్తగూడెం, డిసెంబర్ 17 - ప్రభాతవార్త:

లగచర్ల బాధితులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, రైతులకు బేడీలు.... మంత్రుల జలసాలు... ఇదేనా ప్రజా పాలన అని మాజీ మంత్రి వనమావెంకటేశ్వర్రావు ఆరోపించారు. లగచర్ల రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తాం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో రైతు నుంచి సామాన్యుడు వరకు ఏదో విధంగా ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నారన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించి





నిరసనను తెలియజేశారు. బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ మంత్రివర్యులు వనమా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, పాల్వంచ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, తులసి రెడ్డి, రాజు గౌడ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మాజీ ఎంపిటీసీలు, మాజీ సర్పంచులు, వార్డు మెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వర్క్ షాప్ ఆన్ ఎలక్ట్రికల్ సేఫ్టీ పై అవగాహన సదస్సు

రుద్రంపూర్, ప్రభాతవార్త:

కొత్తగూడెం ఏరియాలోని జి ఎం కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఎస్. ఆనంద వేల్, డి.ఎం.ఎస్ (ఎలక్ట్రికల్) సౌత్ సెంట్రల్ జోన్ హైదరాబాద్చే (మంగళవారం)న కొత్తగూడెం ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించారు. డిఎంఎస్ (ఎలక్ట్రికల్) సౌత్ సెంట్రల్ జోన్ హైదరాబాద్ ఎస్. ఆనంద్ వేల్ కొత్తగూడెం ఏరియా లోని (ఈ అండ్ ఎం) ఇంజనీర్స్ మరియు మేనేజర్ తో ఎలక్ట్రికల్ వర్క్స్ చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సమీక్షా సమావేశాన్ని కి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించడం జరిగింది. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఎలక్ట్రికల్ పని చేయునప్పుడు



రక్షణతో పని చేయించి నట్లుగా ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఎంఎస్ ఎలక్ట్రికల్ గారితో పాటు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, ఎలాంటి అజాగ్రత్తగాలకు లోనే కాకుండా ప్రతి ఉద్యోగి ఎస్ఓపి (సేఫ్ ఆపరేటింగ్ ప్రొసీజర్) మరియు ఎస్ఎంపి (సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్)లను పాటిస్తూ వారికి కేటాయించారు పనులను చేయాలని సూచించారు. తద్వారా వారు రక్షణతో పనిచేయడమే కాకుండా వారి తోటి వారిని కూడా ఏరియా రక్షణ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, ఏజెంట్ బి.రవీందర్, డిజిఎం (ఈ ఎం) జే.వి.ఆర్ సి.హెచ్.పి కే.సోమశేఖర రావు, పిఒ ఎం.శ్రీ రమేష్ ఇతర అధికారులు మరియు కొత్తగూడెం ఏరియాలోని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మరియు మేనేజర్ లు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## బాక్సింగ్ జట్టు ఎంపికలు...

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 17 - ప్రభాతవార్త:



ఈనెల 19 న ప్రగతి మైదానం లో ఎనిమిది గంటల 30 నిమిషాలకు హాజరు కావలెను సబ్ జూనియర్ గర్ల్స్ అండ్ బాయ్స్ 20,21 సీనియర్ మెన్ 22,23 ఈ నెల హైదరాబాద్ షేక్ పెట్ పోటీలలో గ స్టేట్ మీట్ జరగబడును ఆసక్తిగల అభ్యర్థులు 8 గంటలకు చేరుకోవలెను భద్రాద్రి కొత్తగూడెం డిస్ట్రిక్ట్ బాక్సింగ్ సెక్రెటరీ మాట్లపర్తి రమేష్ ఈ ప్రకటనలు ద్వారా తెలియడం జరిగినది వివరముల కొరకు ఆర్గనైజింగ్ సెక్రెటరీ, హెడ్ కోచ్ సత్యబాబు9299903203 ,కోచ్ శ్రీని వాసు 8039378886 సంప్రదించవలెనని, ఈ సెలెక్షన్స్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ నిర్వహించటం జరుగుతుందన్నారు.

## సోలార్ యూనిట్ల ఏర్పాటు కై భూములు పరిశీలన



జూలూరుపాడు, డిసెంబర్ 17 - ప్రభాతవార్త:

మండలంలో సోలార్ యూనిట్లు నెలకొల్పేందుకు ఐటిడిఏ పిఒ ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని అటవీశాఖ వివిధ శాఖల అధికారులు కలిసి భూములను పరిశీలించారు మునియా తండా సూరారం గ్రామ సమీపంలో భూములను పరిశీలించి రైతులతో మాట్లాడారు ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రసాదరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు అటవీ భూముల ఇచ్చిన ఆర్ ఓ ఎఫ్ ఆర్ గల భూమిలో గిరిజన రైతులను బలోపేతం చేసేందుకు సోలార్ యూనిట్లు నెలకొల్పేందుకు భూములను పరిశీలించడం జరిగింది అన్నారు మండలంలోని మూడు ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ను మూడు కిలోమీటర్ల పరిధిలో అందుబాటులో ఉన్న భూములను పరిశీలించి సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల ద్వారా సోలార్ యూనిట్లు ఏర్పాటుచేసి తద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్తు ప్రభుత్వం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు మండలంలోని మూడు సబ్ స్టేషన్ ద్వారా విద్యుత్తు వినియోగించడం జరుగుతుందన్నారు రెండు సబ్ స్టేషన్ల పరిధిలో భూములు అందుబాటులో లేవని ఒక్క సబ్ స్టేషన్ పరిధిలో భూమి అందుబాటులో ఉన్న రైతులు ఈ విషయంపై సానుకూలంగా స్పందించారని ఆయన పేర్కొన్నారు కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ వ్యవసాయ శాఖ అధికారి రెవెన్యూ ఇన్స్పెక్టర్ పంచాయతీ కార్యదర్శి అటవీ శాఖ సిబ్బంది హనుమా ఎఫ్ ఎస్ ఓ నరసింహారావు ఎప్పి పాలు పాల్గొన్నారు

## ఏరియా జీఎంను కలిసిన రజాక్

రుద్రంపూర్, డిసెంబర్ 17 - ప్రభాతవార్త:

మంగళవారం రోజున కొత్తగూడెం ఏరియా జి.ఎం ఆఫీస్ నందు జనరల్ మేనేజర్ శ్రీ శాలెం రాజుతో ఐఎన్టియు సి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ కలిశారు.కొత్తగూడెం ఏరియాలో ఉన్న ఉద్యోగుల మైన్స్, ఒసి పీస్ , డిపార్ట్మెంట్ సమస్యలపై చర్చించడం జరిగింది. త్వరిత గతిన సమస్యలు పరిష్కరించాలని కోరగా జీఎం సానుకూలంగా స్పందించారని చెప్పారు.

# రుణమాఫీ రైతు భరోసా పై రైతు సంఘం ధర్నా

*మధిర డిసెంబర్ 17 ప్రభాతవార్త*

ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన రైతు రుణమాఫీ రైతు భరోసా హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. రైతు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అధికారులకు వినతిపత్రం అందజేసిన అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బెజవాడ రవిబాబు, రైతు సంఘం జాతీయ నాయకురాలు మందడపు రాణి , మాట్లాడుతూ, రెండు లక్షలలోపు పంట రుణాలను మాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఏడాదికావస్తున్న మాఫీ నీ పూర్తిస్థాయిలో చేయలేదని అన్నారు. ఇప్పటి




వరకు ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించిన రైతు భరోసా జమ చేయకుండా కాలాయాపన చేస్తూ పరోక్షంగా రైతులను అప్పుల ఊబిలోకి నెట్టివేస్తోందన్నారు. తక్షణమే రైతు భరోసా జమ చేయకుంటే పెద్దఎత్తున ఆందోళను చేపడతామని హెచ్చరించారు. ధరణి పోర్టల్ పై అనేక ఆరోపణలు చేసి రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం దానికి తగిన విధంగా కొత్త రెవిన్యూ చట్టం తీసుకురావడంలో తీవ్ర జాప్యం చేస్తుండటంతో సాగుదారులు అన్యాయానికి గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు రహీం, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి మంగళగిరి రామాంజనం, శిలువేరు శ్రీనివాస రావు, మచ్చ వెంకటేశ్వరరావు, రంగు నాగ కృష్ణ, పొన్నవెల్లి అప్పారావు, ఎస్ కే కొండ, సుజాత, పరుచూరి రామారావు, నాగలక్ష్మి, కిట్టమ్మ తదితరులు పాల్గొన్నారు.




**మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ**

## మతిస్థిమితం లేని వృద్ధుడిని బంధువులకు అప్పగింత

*మధిర డిసెంబర్ 17 ప్రభాతవార్త*



మతిస్థిమితం కోల్పోయి మదిలోని ఆర్కే ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధుడిని మంగళవారం అతని కుటుంబ సభ్యులకు ఫౌండేషన్ బాధ్యుడు దోర్నాల రామకృష్ణ అప్పగించారు. గుంటూరు జిల్లా సత్తెనపల్లి తాలూకా వన్నాయి పాలెం గ్రామానికి చెందిన గురవయ్య(80) కొన్ని రోజుల క్రితం మతిస్థిమితం కోల్పోయి ఇంటి నుండి వెళ్లిపోయాడు. రోడ్లపై తిరుగుతున్న ఇతని గుర్తించిన రామకృష్ణ తన ఆశ్రమంలో ఉంచి అతనికి సపరియలు చేయడంతో పాటు చికిత్సను అందించారు. స్వస్థత చేకూరిన ఇతని ఆచూకీ తెలుసుకునే నిమిత్తం సోషల్ మీడియా వేదికగా ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల్లో పోలీస్ శాఖ ద్వారా మిస్సింగ్ రికార్డులను పరిశీలించి తెలిసిన సమాచారం మేరకు ఇతని కుమారుడు మంకు నరసింహారావు మంగళవారం మధిరకు వచ్చాడు. తండ్రిని గుర్తించిన కుమారుడు, వృద్ధుడు ఆనంద భాష్పాలతో ఇరువురు ఒకరినొకరు ఆలింగనం చేసుకోవడం కనిపించింది. తమ తండ్రిని కాపాడి ఆశ్రయం కల్పించినందుకు ఆర్కే ఫౌండేషన్ బాధ్యులు రామకృష్ణకు వృద్ధుని కుమారుడు మంకు నరసింహారావు కృతజ్ఞతలు తెలిపారు.

## అంబేద్కర్ కు వినతి పత్రం అందజేసి నిరసన



*మధిర డిసెంబర్ 17 ప్రభాతవార్త*

లగచర్ల సంఘటనలో భూములు ఇయ్యము అన్నందుకు అన్నందుకు రైతులపై కేసు నమోదు చేసి జైల్లో పెట్టిన సంఘటనపై నిరసన వ్యక్తం చేస్తూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మధిరలో మోటార్ సైకిల్ తో నిరసన ప్రదర్శన నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు ఆధ్వర్యంలో నాయకులు వినతిపత్రాన్ని అందజేసి ప్రభుత్వ తీరుపై నిరసనను వ్యక్తం చేశారు. సందర్భంగా లింగాల మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతన్న చేతికి బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. భూములు గుంజుకోవద్దు అని లగచర్ల రైతులు తిరగబడితే వారి మీద అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టి థర్డ్ డిగ్రీ ప్రయోగించిన కాంగ్రెస్ ప్రభుత్వం అనారోగ్యం తో బాధపడుతున్నా రైతులను ఆసుపత్రికి బేడీలు వేసి తీసుకెళ్లడం హేయమైన చర్య అన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎవరు ప్రశ్నించిన అక్రమ కేసులు పెట్టి అణిచివేయడమే ఇందిరమ్మ రాజ్యం.. ప్రజా పాలనా అని నిలదీశారు. తక్షణమే అ రైతుల మీద పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి వారిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తీళిళీ పార్టీ చింతకాని, ఏర్రుపాలెం మండలాల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, పంభీ సాంబశివరావు,, మాజీ చైర్మన్ లు చిత్తారు నాగేశ్వరరావు, బంధం శ్రీనివాసరావు, తదితర తీళిళీ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లగచర్ల రైతులను విడుదల చేయాలని నిరసన

*మధిర డిసెంబర్ 17 ప్రభాతవార్త*



..బి ఆర్ యస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మంగళవారం బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి చేతులకు బేడీలు వేసి నిరంకుశంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఖండిస్తూ రైతన్నలపై అక్రమ కేసులను ఎత్తివేయాలని వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ గారికి వినతి పత్రం ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లతా జయకర్, సొసైటీ అధ్యక్షులు బిక్కి కృష్ణ ప్రసాద్, మధిర బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ రూరల్ పార్టీ అధ్యక్షులు పల్లపోతు వెంకటేశ్వరరావు, రావూరి శ్రీనివాసరావు, నాయకులు వాసిరెడ్డి నాగేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, కర్నాటి శ్రీనివాసరావు, కోఆప్షన్ సభ్యులు కొఠారి రాఘవరావు, యూత్ అధ్యక్షులు అబ్బూరి రామన్, గద్దల స్వామి, చారుగుండ్ల నరసింహమూర్తి, తొగరు ఓంకార్, మిరియాల సీతారామయ్య, బట్టా గోవిందరాజు, అల్లు అంకబాబు, కుర్ర అప్పారావు, మిరియాల సీతారామయ్య, గుండాల సర్వయ్య, గద్దల శేషయ్య, రెడపంగి గోపాల్, లంకెమల్ల నాగేశ్వరరావు, గాలి నాగేశ్వరరావు, దేవిశెట్టి రామకృష్ణ, బోళ్ళ రామకృష్ణ, మందడపు మోహన్ రావు, బొల్లెద్దు వెంకయ్య, మస్తాన్ వలి, కొర్లగంటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు... నారాయణపురం పిఎసిఎస్ కు రూ.30 లక్షల స్థలం వితరణ.

## సహకారం మరింత బలోపేతం చేస్తాం

### బత్తినేని ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బత్తినేని నాగప్రసాదరావు

*బోనకల్: ప్రభాతవార్త,,*



మండలంలోని నారాయణపురం ప్రాథమిక సహకార పరపతి సంఘానికి రూ.30 లక్షల విలువచేసే 75 సెంట్ల స్థలాన్ని బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, నారాయణపురం పిఎసిఎస్ చైర్మన్ బత్తినేని నాగప్రసాదరావు కొనుగోలు చేసి వితరణగా సొసైటీ సభ్యులకు మంగళవారం అందజేశారు. తహసీల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించి తహసీల్దార్ అనిశెట్టి పున్నంచందర్ సమక్షంలో పత్రాలను సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నాగప్రసాదరావు మాట్లాడుతూ నారాయణపురం, చిన్నబీరవల్లి గ్రామాల రైతులకు నారాయణపురం ప్రాథమిక సహకార పరపతి సంఘం నుంచి మరింత సహకారం అందిస్తామని అన్నారు. సొసైటీ రూ.1.50 కోట్ల లాభాల్లో ఉందని, 700 మందికి పైగా సభ్యులు ఉన్నారని అన్నారు. రైతులు సొసైటీ సేవలు వినియోగించుకొని జిల్లాలో మొదటి స్థానంలో నిలపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్కుమార్, మాధవరపు వెంకటేశ్వరరావు, విశ్రాంత సిఈఓ యనమద్ది శ్రీనివాసరావు, మాజీ సొసైటీ ఛైర్మన్ కాకాని

## భరత్ ఈటెక్నోలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



*మధిర డిసెంబర్ 17 ప్రభాతవార్త*

మధిర పట్టణంలోని భరత్ ఈ టెక్నో స్కూల్ లో సెమీ క్రిస్మస్ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్ శీలం విద్యాలత, శీలం వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క హాజరయ్యారు. కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ టెక్నో స్కూల్ అధ్యాపక బృందం మల్లు నందిని విక్రమార్క ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంతోష్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు కోన ధని కుమార్, గద్దల మాధురి ధీరావత్ మాధవి. ప్రిన్సిపల్ జింకల కోటేశ్వరరావు డీన్ రవీందర్ రెడ్డి, స్రవంతి, ఉమా, భవాని, అజీం, పాషా, నాగరాజు పలువురు ఉపాధ్యాయులు నాయకులు పాల్గొన్నారు

## ముదిగొండ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్. సీఐ మురళీకి సిపి ప్రశంస మెమొంటో.

*ముదిగొండ ప్రభాతవార్త.*

ముదిగొండ పోలీస్ స్టేషన్ ను మంగళవారం రోజున పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ కు సీఐ మురళి తమ సిబ్బందితో కలిసి పుష్పగుచ్చం ఇచ్చారు. అనంతరం పోలీస్ స్టేషన్ తో పాటు పరిసరాలను పరిశీలించారు. ఆహ్లాదకర వాతావరణంతో పాటు ప్రశాంతతమైన వాతావరణంలో స్టేషన్ను నూతన అంగులతో ఆధునికరించిన ఎస్హెచ్ఓ సీఐ మురళిని మెచ్చుకొని మెమెంటో ఇచ్చి అభినందిం చారు. అనంతరం సీఐతో మాట్లాడి క్రైమ్ రేట్ ని అడిగి, తెలుసు కున్నారు. పలు కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించి నేరాల నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిర్యాదులు పెండింగ్ లేకుండా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సిపి సునీల్ దత్ సీఐ మురళికి సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఏసిపి తిరుపతి రెడ్డి, ఎస్సైలు గజ్జల నరేష్, అనంత రాములు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఉపాధ్యాయులకు అటెండెన్స్ సర్టిఫికెట్స్ ఇవ్వాలి

*బోనకల్. ప్రభాతవార్త,,*

సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించిన మండల పరిధిలోని ఉపాధ్యాయులకు అటెండెన్స్ సర్టిఫికెట్స్ ఇవ్వాలని గౌరవ తాసిల్దార్ గారికి టీఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గౌరవ తాసిల్దార్ గారు మాట్లాడుతూ ఉన్నత అధికారులతో చర్చించి త్వరలోనే సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించిన ఉపాధ్యాయులకు అటెండెన్స్ సర్టిఫికెట్ ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ..అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు సంపూర్ణంగా నిధులు మంజూరు చేయాలి మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా అభివృద్ధి పనులు నిర్వహించిన పాఠశాల కమిటీలకు మంజూరైన మొత్తం అమోంటును ఆయా పాఠశాల కమిటీలకు మంజూరయ్యే విధంగా గౌరవ కలెక్టర్ గారికి తగిన సిఫారసు చేయాలని బోనకల్ మండల ఎంపీడీవో ఆఫీస్ సూపర్డెంట్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సందర్భంగా సూపర్డెంట్ గారు మాట్లాడుతూ ఎంపీడీవో గారితో చర్చించి ఏఈ గారితో రిఎస్టిమేషన్ వేయించి సంపూర్ణంగా నిధులు అందేలా కృషి చేస్తామని తెలియజేయడం జరిగింది.

# విశ్రాంత ఉత్తమ ఉపాధ్యాయ గిరి పుత్రుడు హరిలాల్

## కలెక్టర్ ముజ్మిల్ ఖాన్ తో ఆత్మీయ కలయిక,,

*క్రైమ్ ఖమ్మం డిసెంబర్ 17 ప్రభాతవార్త :*

మారుమూల గిరిజన తండా ఆ కుటుంబంలో అక్షర శిల్పి విశ్రాంత గిరిజన ఉపాధ్యాయ గిరి పుత్రుడు భూక్యహరిలాల్ నాయక్ గల్లీ నుంచి ఢిల్లీ వరకు ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజల మనసు దోచుకొని ఎన్నో ఉత్తమ అవార్డులు అందుకున్న హరిలాల్ బంజారా కుటుంబాలకు ఆదర్శప్రాయుడు ఖమ్మం జిల్లా ఏనుకూరు మండలం కోనయీపాలెం గ్రామానికి చెందిన హరిలాల్ జిల్లా రాష్ట్రం జాతీయస్థాయిలో అవార్డులు పొంది ఉన్నారు మంగళవారం జాతీయ పెన్షనర్స్ డే ను పురస్కరించుకొని కొంతమందిని ఎంపిక చేశారు వారిలో హరిలాల్ ఒకరు జిల్లా కలెక్టర్ ముజిమిల్ ఖాన్ భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ తో ఆత్మీయంగా కలుసుకొని ప్రశంసలు అందుకున్నారు ప్రతి ఏటా పెన్షనర్స్ డే ను ఉపాధ్యాయులు స్ఫూర్తితో నిర్వహించుకోవడం ఆనందాకమని ఈ సందర్భంగా కలెక్టర్ భుజం తట్టి గుర్తు చేశారు జిల్లా బంజారా సేవాలాల్ గౌరవ అధ్యక్షుడిగా గుర్తింపు పొంది పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్న వివరాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు స్వచ్ఛంద సేవలో ఆపద్బాంధవుడుగా ఆదర్శంగా నిలుస్తున్న హరిలాలు కృషికి నిదర్శమని పరువు అభినందించారు ఈ సందర్భంగా విశ్రాంతర ఏంజెల్ బన్సీలాల్ దంపతులను కలెక్టర్ పూలమాలలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు ఆవుల నరసయ్య విశ్రాంత ఉపాధ్యాయులు ఉద్యోగులుభూక్య చందూలాల్ నాయక్ , రాయల బాలస్వామి బూదురు శేషయ్య పోతన పోయిన వీరయ్య ఎస్ శేషయ్యకూడా పాల్గొన్నారు



# వైభవంగా పర్ణశాలలో స్వామి వారి పునర్వసు కళ్యాణం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

భద్రాచలం దేవస్థానానికి అనుబంధ దేవాలయమైన దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల పుణ్యక్షేత్రంలో పునర్వసు నక్షత్రం సందర్భంగా శ్రీసీతారామచంద్రస్వామి వారి మాసకళ్యాణం మంగళవారం వైభవంగా నిర్వహించారు. ప్రతి నెల స్వామి వారి జన్మనక్షత్రమైన పునర్వసు నక్షత్రం రోజున పర్ణశాలలో స్వామి వారి కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఉదయం స్వామి వారికి విశేష తిరుమంజనం నిర్వహించి ఆలయ ప్రాంగణంలో సాంప్రదాయానుసారంగా అన్ని వైదిక కార్యక్రమాలను అర్చకస్వాములు నిర్వహించారు. పర్ణశాలకు వచ్చిన భక్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు చక్కెరపొంగలి ప్రసాదాన్ని, ఒక భక్తుడి ఆర్థిక సహాయంతో అందించారు. చాట్ల సింహాచలం దంపతులు కళ్యాణం టిక్కెట్లు పొంది కళ్యాణ ఉభయ దాతగా కళ్యాణంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇంచార్జ్ అనిల్‌కుమార్, శేషం కిరణ్‌కుమారాచార్యులు, భార్గవాచార్యులు, శ్రీరంగం వెంకటాచార్యులు, నలదీగల నర్సింహాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా పెన్షనర్స్ వేడుకలు

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*

ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కమిటీ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం పెన్షనర్స్ డే వేడుకలు ఆ సంఘ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ .. విశ్రాంత ఉద్యోగులు పెన్షన్ పొందటానికి కారకుడు డీ.ఎస్.నకారా అని, పెన్షన్ దారుల కోసం చేసిన న్యాయపోరాటం ఆయనకు విశేష మైన గుర్తింపు లభించుటకు కారణం అయ్యిందని పేర్కొన్నారు.ఆయన పోరాట ఫలితమే ఈనాడు పెన్షనర్లు పెన్షన్‌లు పొందడం జరుగుతుందని అన్నారు. నకారా గారికి వర్ధంతి సందర్భంగా పెన్షనర్లకు సాధించి పెట్టిన రాజ్యాంగబద్ధమైన పెన్షన్ హక్కులను కాపాడుకోవటమే ఆయనకు ఇచ్చేటువంటి ఘన నివాళి అని అన్నారు. అదేవిధంగా ఎస్.రాజబాబు. బద్రీనాథ్‌లు ప్రసగించారు. అనంతరం గంజి బాబు, గండేపల్లి సీతారత్నంలను పూలదండలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎల్.వి.ప్రసాద్. కోశాధికారి డి.కృష్ణమూర్తి, సహాయ కోశాధికారి నాళం సత్యనారాయణ, సుబ్బయ్య చౌదరి,టి.శివ ప్రసాద్, వి.రంగయ్య. విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, రాంబ్రహ్మాచారి, కృష్ణ, బి. రాజు, అక్కయ్య, పంపన సత్యనారాయణ, చంద్రావతి, శిరీష, బంధు నరసింహారావు, దుర్గాప్రసాద్, పురుషోత్తం, రాంబాబు అధిక సంఖ్యలో పెన్షనర్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రణాళికలతో విద్యార్థులు పరీక్షలకు సిద్ధం కావాలి

## -ఇంటర్మీడియట్ విద్యాధికారి హెచ్ వెంకటేశ్వరరావు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

ఇంటర్‌మీడియట్ విద్యార్థిని, విద్యార్థులు ఒక ప్రణాళిక బద్ధంగా రాబోయే పరీక్షలకు సన్నధం కావాలని, ఇంటర్మీడియట్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా విద్యాధికారి హెచ్.వెంకటేశ్వరరావు విద్యార్థులకు తెలిపారు. మంగళ వారం దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా విద్యార్థిని, విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. సైన్స్ విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షలు సమీపిస్తున్న సమయంలో ఒత్తిడి లోను కాకుండా సమయపాలన పాటిస్తూ టైన్‌టేబుల్ తయారు చేసుకోవాలని సూచించారు. కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితో సమావేశం నిర్వహించి ఇంటర్ మీడియట్ కమీషనర్ సూచనల ప్రకారం రికార్డులను తనిఖీ నిర్వహించారు. రాబోయే పరీక్షల్లో అధిక ఉత్తీర్ణత సాధించాలని, కళాశాల అధ్యాపకులు 90 రోజుల ప్రణాళిక తయారు చేసుకుని దానిని పాటిస్తూ విద్యార్థుల ఉత్తీర్ణతలో ముందు ఉండేలా, ప్రతి అధ్యాపకుడు భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సీ.హెచ్.కృష్ణవేణి, పలువురు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# దుబాయ్ డెలివరీ బాయ్స్ ఉద్యోగాలకై నిర్వహించు ఇంటర్వ్యూకు హాజరు కావాలి

## ఇండియన్ టూ వీలర్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి

## నెల 20న నిర్వహించు ఇంటర్వ్యూకు హాజరు కావాలి

## జిల్లా ఉపాధి అధికారి మాధవి

*ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ డిసెంబర్ 17 ప్రభాత వార్త*

దుబాయ్ (గీతిని) లో డెలివరీ బాయ్స్ గా పని చేయుటకు బైక్ రైడర్స్ కోసం ఈ నెల 20న హైదరాబాద్ విజయనగర కాలనీ లోని మల్లేపల్లి ఐ.టి. ఐ. క్యాంపస్ లో టాం కాం ద్వారా నిర్వహించు ఇంటర్వ్యూ కు ఆసక్తి, అర్హత గల వారు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాల శాఖ క్రింద నమోదు చేయబడిన రిక్రూట్మెంట్ ఏజెన్సీ టామ్ కామ్ అని, దీని ద్వారా తెలంగాణ నుండి అర్హత, నైపుణ్యం కలిగిన వారికి ఉద్యోగాలు కల్పించేందుకు విదేశాలలో ప్రభుత్వ, ప్రైవేట్ రిజిస్టర్డ్ ఏజెన్సీలతో భాగస్వామ్యం కుదుర్చుకున్నదని తెలిపారు.అభ్యర్థులు 21 నుండి 38 సంవత్సరాల వయస్సు కలిగి తప్పనిసరిగా కనీసం పదవ తరగతి ఉత్తీర్ణులై, 3 సంవత్సరాల పాతది డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ఇంటర్వ్యూ కు ఒరిజినల్ పాస్ పోర్ట్ తప్పని సరిగా తీసుకురావాలని సూచించారు.మరిన్ని వివరాలకు 9440050951 9440049861 / 94400 51452 నెంబర్లను సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

# అనుమానస్పద మృతి పై కేసు నమోదు

*క్రైమ్ ఖమ్మం డిసెంబర్ 17 ప్రభాతవార్త :*

అనుమానాస్పద మృతిపై ఫిర్యాదును పురస్కరించుకొని మంగళవారం పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న వివరాలు ఈ లాఉన్నాయి పోలీసులు కథనం ప్రకారం ఖానాపురం కు చెందిన కొప్పెర లక్ష్మీనారాయణ రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తున్నాడు అతనికి ఇద్దరు కుమారులు కలరు ఉమ్మడి కుటుంబం గా ఉన్న కుటుంబంలో ఇటీవల కాలంలో పెద్ద కుమారుడు గోపినాథ్ బాగా మద్యం సేవించి ఘర్షణ పడుతున్నాడు మధ్యాహ్న సమయంలో తల్లి కొప్పరవాణి మందలించడంతో తన తల్లితో గొడవ పడుతున్న విషయాన్ని ఇరుపక్కల వారి దృష్టికి తీసుకెళ్లారు ఈ లోగా ఇంటిలోకి వచ్చి చూసేసరికి ఆమెలో వచ్చిన లేకపోవడంతో వెంటనే ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పరీక్షించారు దీంతో ఆమె చనిపోయిందని వైద్యులు నిర్ధారించారు మృతురాలి చిన్న కొడుకు చంపి ఉంటాడని అనుమానంతో పోలీసులకు కేసు నమోదు చేసినారు

# ఖాళీ పోస్టుల భర్తీకి త్వరలో కౌన్సిలింగ్

*ఖమ్మం డిసెంబర్ 17 ప్రభాత వార్త:*

జిల్లా వైద్య ఆరోగ్యశాఖచే ఫిబ్రవరి నెలలో 2 న వివిధ ఉద్యోగాల నియామకం కొరకు ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం కొన్ని క్యాడర్ పోస్టులు నింపుటకు సన్నాహాలు చేస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. కళావతి బాయి తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులు అనుసరించి వాటిలో (1) జిల్లా ఎపిడిమియాలజిస్ట్ (మల్టీ జోనల్ క్యాడర్), (2) జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ (జోనల్ క్యాడర్), (3) టి.బి హెల్త్ విజిటర్ (డిస్ట్రిక్ట్ క్యాడర్)గా ఉన్నాయని అభ్యర్థులు గమనించ గలరని అన్నారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం త్వరలో అభ్యర్థులకు కౌన్సిలింగ్ జరిపి పై నియామకాలు చేస్తామని ఆమె ఒక ప్రకటనలో తెలియచేసారు.

# పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శిగా ఏ.వీ.సీతారం నియామకం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శిగా దుమ్ముగూడెం మండలంలోని బండారుగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో ఎస్‌జీటీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఏ.వీ. సీతారాంను రాష్ట్ర కమిటీ నియమించింది. పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కారంపూడి దశంబాబు, సీతారాం నియామకాన్ని ప్రకటించారు. ఆయన నియామకం పట్ల దుమ్ముగూడెం పీఆర్‌టీయూ అధ్యక్ష, కార్యదర్శులు టీ.వంశీమోహన్, శ్రీనివాసరావు, మండల కార్యవర్గ సభ్యులు మల్లికార్జునరావు, ఆర్.నాగరాజు, ఆర్.కే.జియా, పలువురు రాష్ట్ర నాయకులు ధనుకొండ శ్రీనివాసరావు, తన్నీరు శ్రీనివాసరావులు హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నిక కాయడిన పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి ఏ.వీ.సీతారాం మాట్లాడుతూ ... ఉపాధ్యాయ సంఘ బలోపేతానికి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.



## అమెరికన్ మ్యాథ్స్ ఒలింపియాడ్ లో హార్వెస్ట్ విద్యార్థుల ప్రతిభ

*ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 17, ప్రభాత వార్త:*

ప్రపంచ వ్యాప్తంగా విద్యార్థినీ, విద్యార్థులలో గణిత శాస్త్రానికి సంబంధించి ప్రతిభను వెలికి తీసేందుకు అమెరికన్ మ్యాథ్స్ ఒలింపియాడ్ వారు (ఎ.ఎమ్.సి) ఆన్లైన్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మ్యాథ్స్ ఒలింపియాడ్లో తమ విద్యార్థినీ, విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి రెండవ రౌండుకు ఎంపికైనట్లు హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి. రవిమారుత్ , ప్రిన్సిపల్ ఆర్. పార్వతీ రెడ్డి తెలిపారు.గత నెల 6న ఆన్లైన్లో నిర్వహించిన మ్యాథ్స్ ఒలింపియాడ్ మొదటి రౌండ్లో తమ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని పరీక్ష రాయడం జరిగిందన్నారు. ఈ నెల 16న వెలువరించిన ఫలితాలలో రెండవ రౌండ్ అయినటువంటి ఎ.ఐ.ఎమ్.ఇ (అమెరికన్ ఇన్విటేషన్ మ్యాథ్స్ ఎగ్జాం) కు ఐదుగురు విద్యార్థులు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. తమ విద్యార్థులు ఎస్.కె.రియాన్ అరాఫత్, టి.శ్రీజిత్, కె.రిషిత్, ఎన్. రుష్యేంద్రమణి, ఎమ్.జయరాం రెండవ రౌండుకు ఎంపిక కావడం జరిగిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 8, 9, 10 తరగతుల విద్యార్థినీ, విద్యార్థులు అమెరికన్ మ్యాథ్స్ ఒలింపియాడ్ పరీక్షకు హాజరు కావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఐటి బ్రాంచ్ ఇంచార్జ్ జి. ఉమామహేశ్వర రావు, కె. నాగరాజు పాల్గొన్నారు



## రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో సర్వజ్ఞ విద్యార్థుల ప్రతిభ

*ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 17, ప్రభాత వార్త:*

ఈనెల 11 నుంచి 13 వరకు జరిగిన సీఎం కప్ పోటీలలో, పల్లె నుంచి ప్రపంచ స్థాయి విజేతల కొరకు సీఎం కప్ నిర్వహించిన స్పోర్ట్స్ ఆథారిటీ ఆఫ్ తెలంగాణ అండర్ 14 , 17 టేబుల్ టెన్నిస్ పోటీలలో సర్వజ్ఞ విద్యార్థులు విజయకేతనాన్ని ఎగరవేశారు. అండర్ 14 , 17 టేబుల్ టెన్నిస్ పోటీలలో జి చార్విక్, షేక్ పజిల్ విద్యార్థులు మొదటి స్థానాన్ని సాధించి బంగారు పతకాలను గెలుచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ బంగారు పథకాలు సాధించిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు అదేవిధంగా చదువుతోపాటు విద్యార్థులకు ఆటలలో శిక్షణ ఇస్తూ వారిలో దాగివున్న ప్రతిభను వెలికితీస్తూ వాళ్ళ యొక్క మనోధైర్యంతో పాటు ఏకాగ్రత, క్రమశిక్షణకు ఆటలు ఎంతో ముఖ్యమని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కె. నీలిమ రాష్ట్రస్థాయిలో బహుమతులు గెలుచుకున్న విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు సర్వజ్ఞ ఎప్పుడు తోడుగా ఉంటుందని అలానే వారు ముందుందు మరెన్నో విజయాలు సాధించాలని తెలియజేస్తూ వారి సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల యాజమాన్యం ప్రిన్సిపల్ మరియు వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు.




## కల్యాణ లక్ష్మిషాదీముబారక్ చెక్కుల పంపిణి

*ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 17 ప్రభాత వార్త*

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారి సూచన మేరకు ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో పలుడివిజన్లో కల్యాణ లక్ష్మిషాదీముబారక్ చె క్కులను.ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితో పాటు 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి చామకూరి.19వ డివిజన్కార్పొరేటర్వెంకట్నారాయణ,40వ డివిజన్ కార్పొరేటర్ దాదే అమృతమ్మ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖాదర్ బాబా డివిజన్ అధ్యక్షులు సయ్యద్ మహమూద్ బీసీ సెల్ నాయకులు సంపటం నరసింహారావు మైనార్టీ టౌన్ సెక్రెటరీ సయ్యద్ మహారాజుద్దీన్, జివిఎల్ నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.






## అరెస్టు చేసిన గ్రామపంచాయతీ కార్మికులను వెంటనే విడుదల చేయాలి

### 17న జేసీసీ ఆధ్వర్యంలో చలో ఇందిరాపార్క్

*ఖమ్మం డిసెంబర్ 17, ప్రభాత వార్త:*

అరెస్టు చేసిన గ్రామపంచాయతీ కార్మికులను వెంటనే విడుదల చేయాలని టి యు సి ఐ జిల్లా కార్యదర్శి జి రామయ్య డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు సక్రమంగా జీతాలు ఇవ్వకపోవడం వారి ఉద్యోగాలకు గ్యారెంటీ లేకపోవటం దీన్ని నిరసిస్తూ




ఈనెల 17న జేఏసీ ఆధ్వర్యంలో చలో ఇందిరాపార్క్ పిలుపునిచ్చారు, ఒకవైపు పర్మిషన్ ఇచ్చి 16వ తారీకు రాత్రి నుంచి గ్రామపంచాయతీ నాయకులు ఇండ్లకు వెళ్లి బలవంతంగా పోలీస్ స్టేషన్లు తీసుకెళ్లి బైండ్ ఓవర్లు చేసుకోవడానికి వ్యతిరేకంగా, మంగళవారం( టి యు సి ఐ) నగర కమిటీ ఆధ్వర్యంలో ఇండస్ట్రియల్ ఏరియాలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు, ఈ సందర్భంగా టీయు సిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి రవిని ఖమ్మం జిల్లా అధ్యక్షుడు అప్పారావును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వై గోపాల్ రావు కల్లూరు టీ పాలెం తదితర మండలాలకు చెందిన 40 మంది గ్రామపంచాయతీ కార్మికులను అరెస్టులు చేయడం ఇదే నా రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రజా పరిపాలన అని వారి విమర్శించారు .గత ఏ విధానైతే అవలంబించారు అదే విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబించడం కార్మిక హక్కుల మీద దాడులు చేయడం దుర్మార్గమైన చర్య అని వారి విమర్శించారు. ఈ కార్యక్రమాలు టి వి సి ఐ నగర అధ్యక్షులు మొలకలపల్లి లక్ష్మీనారాయణ నగర కార్యదర్శి కొయ్యల శ్రీనివాస్ నగర్ నాయకులు బి రమేష్ శంకర్ రమేష్ వీరయ్య వీరారెడ్డి పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం

రైతన్నలపై కక్ష సాధింపులు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి మారాలంటూ.. అన్యాయమవుతున్న గిరిజన రైతులకు న్యాయంజరగాలంటూ...జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహానికి BRS శ్రేణులు వినతి పత్రం అందజేత.

*ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 17 ప్రభాత వార్త*

BRS పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేగిళి పిలుపుమేరకు ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ముఖ్య నాయకులు మంగళవారం శ్రీ సెంటర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు గారు మాట్లాడుతూ.. రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం వహిస్తున్న మొండివైఖరిని తీవ్రంగా ఖండిస్తూ లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలను తీవ్రంగా ఖండిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే బేషరతుగా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. రైతులపై కక్ష వైఖరి అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి మార్చుకోకపోతే తీవ్ర స్థాయిలో బిఆర్ఎస్ పార్టీ గిరిజన రైతుల పక్షాన ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దాదే అమృత, మక్బుల్, పల్లా రోస్ లీనా ,దండా జ్యోతి అయ్యప్ప రెడ్డి, బుర్రి వెంకట్,మాటేటి నాగేశ్వరావు ,కన్నం ప్రసన్న, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్, తెలంగాణ ఉద్యమకారులు బొమ్మెర రామ్మూర్తి, రఘునాథపాలెం మండల అధ్యక్షుడు వీరు నాయక్, గుత్తా రవి బిచ్చల,తిరుమలరావు, దోకుపర్తి సుబ్బారావు, మేకల సుగుణ రావు,మహిళా నాయకురాలు కొల్లు పద్మ, పల్లా రాజశేఖర్ ,పగడాల నరేందర్ ,శీగి సెల్ నగర అధ్యక్షుడు సురేష్ ,మాజీ కౌన్సిలర్ వంగాల వెంకట్ ,మైనారిటీ నగర అధ్యక్షుడు శంషుద్దీన్, షకీన,పార్టీ నాయకులు చేతి క్రిష్ణ, దానయ్య , అబ్బాస్, బలుసు మురళీకృష్ణ, బోజెడ్ల రాంమోహన్ ,నిరోష,పార ఉదయ్ ,కిషన్ నాయక్ ,వీరేందర్, సద్దాం షేక్, బురాన్ ,ఉస్మాన్, నెమలి కిషోర్, ఆరెంపుల వీరభద్రం , మలునూర్ ,నారమళ్ళ వెంకన్న ,పాషా, ప్రాన్సిస్, వెంకట్, సూత్రా ల శ్రీను ,దరిపెల్లి శ్రీను ,ఉదయ్, లింగరాజు ,కిట్టు ,కోటి ,తిరుమల్ ,వెంకట్ ,సైదా హుస్సేన్ ,కుమ్మరి వెంకటేశ్వర్లు , ఇమామ ,నగేష్ ,శైలేజా,మాదవి ,ఆస్మా ,నాగరాజు ,అనీల్, షరీఫ్, వీరేశం గౌడ్ ,ఫక్రుద్దీన్, నాగరాజు,ఖాదర్,చింతపల్లి వెంకన్న ,తదితరులు పాల్గొన్నారు



## రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన త్రివేణి విద్యార్థిని

*ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 17, ప్రభాత వార్త:*

ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో జరుగుతున్న సీఎం కప్ ఎస్ జి టి కరాటే పోటీ లో ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలకు చెందిన ఎన్ సంధ్య మొదటి బహుమతి గెలుచుకున్నది. తదుపరి రాష్ట్రస్థాయిలో జరగబోయే పోటీలకు ఎంపి కావడం జరిగింది. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, త్రివేణి కృష్ణవేణి విద్యా సంస్థల అధినేత యార్లగడ్డ వెంకటేశ్వర రావు, పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, పాఠశాల ప్రిన్సిపల్ పి రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న ముస్తఫా లు గెలుపొందిన విద్యార్థినిని అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



# కొండాపురం భూగర్భగనిలో తగ్గని నీళ్లు

**-నీటిని బయటకు పంపేందుకు 10 మోటర్లు ఏర్పాటు**

**-అండర్ గ్రౌండ్ మైన్‌లో బొగ్గు ఉత్పత్తికి పూర్తిగా బ్రేక్**

**-ప్రత్యేకంగా ఏర్పాటు చేసి పంపులతో 24 గంటలు నీరు బయటకు పంపుతున్నాం**

**- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్17:*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కొండాపురం భూగర్భగనిలో బొగ్గు తవ్వుతుండగా పని ప్రదేశంలో వాటర్ ఫీజర్ ఏర్పడిందని, అండర్ గ్రౌండ్ మైన్‌లో బొగ్గు ఉత్పత్తికి పూర్తిగా బ్రేక్ పడిందని ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన మంగళవారం తన కార్యాలయంలో ప్రభాత వార్తతో మాట్లాడారు. ఈనెల 7న కొండాపురం అండర్ గ్రౌండ్ మైన్‌లోని 42 లెవల్ యం డీప్ నందు వాటర్ ఫీజర్ ఏర్పడిందన్నారు. దీని పరిమాణం 2060జీపీఎం గా గుర్తించినట్లు తెలిపారు. అకస్మాత్తుగా బయటికి వచ్చిన వేడి నీటిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 10 మోటార్ల ద్వారా బయటికి పంపుతున్నామని అన్నారు. అండర్ గ్రౌండ్ మైన్‌లో వాటర్ రావడంతో వెంటనే యంత్రాలను, ఉద్యోగులను సురక్షితంగా బయటకు తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ మైన్‌లో ఎమర్జెన్సీ అర్గనైజేషన్‌ను ఏర్పడిందని, అయినప్పటికీ ఎలాంటి నష్టం జరగలేదన్నారు. ప్రతి రోజు 500ల టన్నుల



బొగ్గు ఉత్పత్తి లక్ష్యమని, అత్యంత నాణ్యమైన జీ6 గ్రేడ్ కోల్ ఉందని, బొగ్గు ఉత్పత్తికి పూర్తిగా బ్రేక్ పడిందన్నారు. ఇప్పటి వరకు 35 లెవల్ వరకు వాటర్ వచ్చిందన్నారు. పని ప్రదేశంలో వచ్చిన నీటి ప్రవాహాన్ని హైడ్రోజియోలాజిస్టుల ద్వారా అన్వేషణ జరుగుతుందన్నారు. ఈ మైన్ భూమి పొరల నుంచి నీరు బయటకు వస్తుందన్నారు. ఇప్పటికే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పంపుల ద్వారా నీటిని బయటకు పంపే ప్రక్రీయ ప్రారంభించి, పంపుల ద్వారా నీటిని బయటకు పంపుతున్నారు. ఇతర ఏరియాల్లోనుంచి పైపులు, పంపులు తీసుకువచ్చినట్లు ప్రతి రోజు 24 గంటలు పంపులు నడుస్తున్నట్లు తెలిపారు. కొంత వరకు వాటర్ శాతం తగ్గుముఖం పట్టిందని అన్నారు. నీటిని పూర్తిగా తోడేసిన తర్వాత బొగ్గు ఉత్పత్తి ప్రక్రియ ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.




## ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న ప్రభుత్వం

**మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్17:*



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్ అన్నారు. ఆయన మంగళవారం మండలంలోని విద్యానగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ జెండాలను ఎగరవేసే విధంగా కార్యకర్తలు పనిచేయాలన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లను అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గాండ్ల సురేష్, సుబ్బారెడ్డి, రాంమూర్తి, ముసలి శ్రీను, గణేష్‌రెడ్డి, నాగేశ్వరరావు, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియా స్ట్రక్చర్ సమావేశం

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్17:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా స్ట్రక్చర్ సమావేశాన్ని మంగళవారం స్థానిక జీఎం కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నందు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అధ్యక్షతన గుర్తింపు సంఘం నాయకులు, ఏరియా అధికారులతో నిర్వహించారు. ఈసమావేశంలో ఏరియా గుర్తింపు సంఘం(ఏఐటీయూసీ) బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్ పది సమస్యలపైన యజమాన్యంతో చర్చించారు. అన్ని సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయా విభాగాల అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి. శ్యామ్‌సుందర్, ఏజీఎం (సివిల్) డి. వెంకటేశ్వర్లు, మణుగూరు, పీకేఓసీ పీవోలు టి. లక్ష్మీపతిగౌడ్, శ్రీనివాస చారి, డీజీఎంలు సలగల రమేష్, కె. వెంకట్రావు, ఎస్‌వో వెంకటరమణ, డీవైసీఎంవో మేరి కుమారి, శోభన్‌బాబు, శ్రీనివాస్, రామేశ్వరరావు, గుర్తింపు సంఘం నాయకులు రాంనర్సయ్య, వేకల ఈశ్వర్‌రావు, పుల్లయ్య, నాగరాజుతదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు బంగారు హారం బహూకరణ

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి మంగళవారం గుంటూరుకు చెందిన పదర్తి బ్రదర్స్ బంగారు హారాన్ని బహూకరించారు. హారం బరువు 35 గ్రాములు ఉందని, విలువ రూ.2,50,000లు ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు దర్శన ఏర్పాట్లను గావించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం అమలుకు చర్యలు తీసుకోవాలి

**-అసెంబ్లీలో పినపాక ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్17:*



సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం అసెంబ్లీలో సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను ప్రస్తావించారు. యావత్ సింగరేణిలో వివిధ విభాగాల్లో సూమారు 30 వేలకు పైగా కాంట్రాక్టు కార్మికులు పని చేస్తున్నారని, వారికి కనీస వేతనం లేకుండా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. మణుగూరు ఏరియాలో 2వేల మందికి పైగా కాంట్రాక్టు కార్మికులు ఉన్నారు. వీరు కూడా పర్మినెంట్ కార్మికులకు సమానంగా శ్రమిస్తూ కనీస వేతనం లేకుండా పని చేస్తున్నారని, వారి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కనీస వేతనం అమలు చేయడం కేవలం ఆర్థిక భద్రతే కాకుండా వారి పిల్లల విద్య, ఆర్యోగం వంటి అంశాలు కూడా కీలకమని అసెంబ్లీ స్పీకర్ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎన్నో ఏళ్లుగా కాంట్రాక్టు కార్మికులు పని చేస్తున్నారని, పర్మినెంట్ కార్మికుల కంటే ఎక్కువగా శ్రమిస్తున్నారు. కనీస వేతనం అమలు చేయడం అనేవి వారి హక్కు అని దీనిపై ప్రభుత్వం చర్యలు తీసుకుని వారి హక్కులను కాపాడాలని ఆయన కోరారు.

## లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తి వేయాలి

**-మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్17:*



లగచర్ల రైతులపెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పినపాక నియోజకవర్గం బీఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మణుగూరు పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే లగచర్ల రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని అన్నారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి వినతి పత్రం అందజేశారు. మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్లు కుర్రి నాగేశ్వరరావు, కుంటా లక్ష్మణ్, కో కన్వీనర్లు బొలిశెట్టి నవీన్, నూకారపు రమేష్, ఎడ్ల శ్రీను, కొడి అమరేందర్, అడపా అప్పారావు, మునకోటి ప్రమీల, పాకాల రమాదేవి, రవి, రంజిత్, వీరన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ అధికారులు తవ్విన కందకాన్ని పూడ్చిన గిరిజనులు

*అశ్వాపురం, డిసెంబర్ 17, ప్రభాతవార్త.*



మండల పరిధిలోని మనుబోతులగూడెంలో గిరిజనులు పోడు సాగు చేసి అరుగాలం కష్టించి పండించిన పత్తి, వరి చేల చుట్టూ అటవీ అధికారులు కందకం తవ్వించారు. దిక్కు తోచని స్థితి లో ఉన్న వారికి సి పి యం పార్టీ అండగా నిలబడి, గత వారం గిరిజనులతో సి పి యం పోరుబాట పట్టించారు. అశ్వాపురం మండల కేంద్రం లో భారీ ర్యాలీ తీసి తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ర్యాలీ చేపట్టిన రోజు ఫారెస్ట్ లో గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు సర్వే పూర్తి అయిందని, పట్టాలకు జాప్యం జరుగుతుందని మాజీ పార్లమెంట్ సభ్యుడు మీడియం బాబూరావు ఫారెస్ట్ అధికారులకు తెలిపారు. వారం రోజులలో అధికారులు ట్రెంచ్ పుడ్చకపోతే గిరిజనులే ట్రెంచ్ పూడ్చి తమ పంటలు తెచ్చుకుంటారని తెలిపారు. అదే పద్దతి లో మంగళవారం సీపీయం ఆధ్వర్యంలో మనుబోతుల గూడెం లోని గిరిజనులు అందరు ఏకమై ట్రెంచ్ పూడ్చి వేశారు. ఈ సందర్భంగా సి పి యం జిల్లా కమిటీ సభ్యులు గద్దల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం సర్వే చేసిన భూములలో గిరిజనులు పోడు సాగు చేస్తే పంట తీసుకు పోకుండా చుట్టూ ట్రెంచ్ లు కొడుతున్న అధికారులు అటవీ హక్కుల చట్టం గురించి తెలుసుకొని మెలగాలన్నారు . సర్వే చేసిన పోడు పట్టాలకు వెంటనే ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మడివి రమేష్, మండేపూడి సంభాశివరావు, మోకాళ్ళ రమేష్, పవన్, పద్దం లక్ష్మయ్య, సీతమ్మ, చిన్నయ్య, ముస్కి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## లార్డ్ జీసస్ గాస్పల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో రగ్గులు పంపిణీ

*అశ్వాపురం, డిసెంబర్ 17, ప్రభాతవార్త*

మండలంలోని తుమ్మలచెరువు గ్రామపంచాయతీ పరిధిలోని కుర్నాపల్లి కొత్తూరు గ్రామంలో సోమవారం లార్డ్ జీసస్ గాస్పల్ మినిస్ట్రీస్ రిజిస్టర్ ఆర్గనైజేషన్ ద్వారా 60 మందికి ఉలెన్ రగ్గులను పంపిణీ చేశారు. చుట్టూ కొండలు, గుట్టలు వుం డడం వలన చలి ఎక్కువగా వుం డడంతో అక్కడి గ్రామములో ఇబ్బంది పడుతున్న పేదవారు దుప్పట్లు కూడా కొనుక్కోలేని దయనీయమైన స్థితిలో ఉన్న వారిని ఎంపిక చేసి, 60 మందికి ఉలెన్ రగ్గులను ఉచితముగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సమస్త ఫౌండర్ డైరెక్టర్ శ్రీమతి జడ మాధవి లత మాట్లాడుతూ బీదలను కనికరించాలని, సొంత లాభం కొంత మానుకొని పొరుగు వారికి తోడ్పడవోయ్ అని చెప్పిన గురజాడ మాటలను గుర్తు చేశారు. ప్రభువైన యేసుక్రీస్తు చెప్పినటువంటి మాటలను మీలో ఎవడైనను శరీరమునకు కావలసినవాటిని ఇయ్యక సమాధానముగా వెళ్లుడి, చలి కాచుకొనుడి, తృప్తిపొందుడని చెప్పినయెడల ఏమి ప్రయోజనమని గుర్తు చేశారు.

# హిజ్రాలకు ప్రభుత్వ పథకాలను అందించాలి

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: సమాజంలో ఎటువంటి ఆధారం లేకుండా జీవిస్తున్న హిజ్రాలకు ప్రభుత్వ పథకాలను వర్తింపచేయాలని శివశక్తి దండు సారయ్య(సారిక) ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం స్థానిక నిర్వాసిత కాలనీలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాటాడుతూ.. హిజ్రాలకు జీవనోపాధి లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భిక్షాటన సైతం కేంద్ర ప్రభుత్వం ఆంక్షలను విధించడంతో ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. హిజ్రాలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలైన ఫించన్, ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులను, గుర్తింపు కార్డులను మంజూరు చేయాలని వేడుకున్నారు. పక్క రాష్ట్రాల్లో



హిజ్రాలకు ప్రభుత్వం ఫించన్లను అందజేస్తుందని అదే తరహాల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమను ఆదుకోవాలని పేర్కొన్నారు. ఇప్పటికే ట్రాన్స్ జెండర్లను హోంగార్డులుగా అవకాశం కల్పించడం హర్షణీయమని చదువులేని వారికి సైతం ప్రభుత్వ ఉద్యోగాలలో అవకాశం కల్పించాలని కోరారు. గత ప్రభుత్వంతో మాట్లాడేందుకు అనే మార్లు ప్రయత్నించినా కనీసం కలిసేందుకు నిరాకరించారని రేవంత్ రెడ్డి సర్కారైన తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఉమ్మడి జిల్లాలో సుమారు 1000మందికి పైగా ట్రాన్స్ జెండర్లు ఉన్నారని తమను ఆదుకోవాలని పేర్కొన్నారు. ఇల్లెందులో ఇతర ప్రాంతాల నుంచి వచ్చి భిక్షాటన చేస్తున్నారని ఫలితంగా ఇక్కడ దశాబ్దాలుగా స్థిరపడిఉన్న వారి పరిస్థితి ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. తమవారు ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే క్షమించాలని భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామన్నారు. ఎటువంటి జీవనాధారం లేని హిజ్రాలను గతంకంటే ప్రస్తుతం ఆదరిస్తున్నారని వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులను త్వరలోనే కలిసి తమ సమస్యలపై విన్నవించుకుంటామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్వరూప, అఖిల, హన్సిక, సహస్ర, రాధిక తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## క్రీడల్లో ప్రతిభ చూపుతున్న మహిళలు



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: సింగరేణి దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏరియాలోని మహిళా ఉద్యోగులకు స్థానిక జీఎం ఆఫీస్‌లో క్రీడలను నిర్వహించారు. క్రీడల్లో మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చూపించారు. వివిధ క్రీడల్లో గెలుపొందిన మహిళలకు ఈ నెల 23 సింగరేణి దినోత్సవ వేడుకల్లో బహుమతులను అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా సినియర్ పర్సనల్ ఆఫీసర్ సాయిస్వరూప్, సేవా సమితి కో-ఆర్డినేటర్ కె.సాంబయ్య పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పోలీసులపాలన కొనసాగుతుంది

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నిస్తే దాడులు, కేసులు, నిర్బంధాలతోకూడిన పోలీసు పాలన కొనసాగుతుందని మాజీ ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియానాయక్ అన్నారు. మంగళవారం కేటీఆర్ పిలుపులో బాగంగా లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలని డా.బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లగచర్లలో జరిగిన ఘటనలో అరెస్టు చేసిన రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో లాఠీ రాజ్యమేలుతుందని ఆరోపించారు. దేశానికి అన్నంపెట్టే రైతన్నకు



బేడీలు వేయడమే కాకుండా వారిని చిత్రహింసలకు గురిచేస్తూ థర్డ్ డిగ్రీ ప్రయోగించడం సిగ్గుమాలిన చర్య అన్నారు. రైతులను టెర్రరిస్టుల కంటే తీవ్రంగా పరిగణిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న సోషల్‌మీడియా పై కేసులు నమోదు చేస్తూ భయాందోళనలకు గురిచేస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగబద్ధంగా పరిపాలనను విస్మరించి పోలీసులతో పాలన చేయిస్తున్నారని ఆరోపించారు. కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల రైతుల భూములు బలవంతంగా లాక్కునేందుకు ప్రయత్నిస్తే రైతులు తిరగబడితే కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురిచేయడం హేయమైన చర్యఅని అన్నారు. వెంటనే రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ వ్యవస్థాపకుడు దిండిగాల రాజేందర్, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు క్వార్టర్స్ కేటాయింపు



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: ఇల్లెందు ఏరియాలో క్వార్టర్స్ కోసం దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు మంగళవారం ఏరియా జీఎం కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. జీఎం వీసం కృష్ణయ్య ఆదేశాల మేరకు ఎస్టోటూజీఎం బొల్లం వెంకటేశ్వర్లు అర్హులైన ఉద్యోగులకు కౌన్సిలింగ్ ద్వారా క్వార్టర్లను కేటాయించారు. అర్హులైన ఉద్యోగులకు ఎటువంటి సిఫారసులు లేకుండా పారదర్శకంగా క్వార్టర్లను కేటాయించామన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ మోహన్‌రావు, జూనియర్ అసిస్టెంట్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలు అధైర్యపడొద్దు...అండగా ఉంటాం: ఎస్పీ రోహిత్‌రాజు

**-గుండాల మండలం అడవిరామావరం గ్రామాన్ని సందర్శించిన ఎస్పీ**

**-35కుటుంబాలకు వైద్యశిబిరం..నిత్యావసర వస్తువుల పంపిణీ**

గుండాల, ప్రభాతవార్త: అటవీ ప్రాంతాల్లో అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వలస ఆదివాసీల సమస్యలను పరిష్కరించేందుకు పోలీసుశాఖ వెన్నంటున్నగా ఉంటుందని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. మంగళవారం గుండాల మండలం అడవిరామవరంలో పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా ఆళ్లపల్లి మీదుగా మర్కోడు చేరుకుని అక్కడి నుంచి ద్విచక్ర వాహనాలపై అడవిరామవరం చేరుకున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో చికిత్స చేయించుకుని వారికి ఎస్పీ మందులను అందజేశారు. అనంతరం గ్రామంలోని 35 కుటుంబాలకు ప్రాణిక్‌హీలింగ్





ఫౌండేషన్ గుండాల పోలీసుల సహకారంతో ప్రజలకు దుప్పట్లు, సోలార్ లైట్లను, నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్బంగా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ చత్తీస్‌ఘడ్ నుంచి వలస వచ్చిన ఆదివాసీలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా పోలీసుల సహకారం ఉంటుందని అన్నారు. గ్రామ ప్రజలుఎదుర్కొంటున్న సమస్యలపై తదితర శాఖ అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామంలో ఎవరైనా కొత్తవారు కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే మావోయిస్టులు ఎటువంటి సహాయారం అందించవద్దన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను మావోయిస్టులు అడ్డుకోవడం వల్లే ఆదివాసీ ప్రజలకు కనీస మౌళిక వసతులకు నోచుకోలేక పోతున్నారని తెలిపారు. రాష్ట్రంలో నిషేధిత మావోయిస్టులకు మనుగడ లేక దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అన్నారు. ఆదివాసీలకు ఎటువంటి సమస్యలు ఉన్నా పోలీసులకు తెలియజేయాలని ఫలితంగా సమస్యల పరిష్కారం జరుగుతుందన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సహపంక్తి భోజనాలలో ఆదివాసీలతో పాటు కలసి అధికారులు భోజనం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన గుండాల సీఐ రవిందర్, టేకులపల్లి సీఐ సురేశ్, ఎస్సైలు రాజమౌళి, రతీశ్, శ్రీకాంత్‌లను ఎస్పీ అభినందించారు. మెగా వైద్య శిబిరంలో వైద్య సేవలను అందించేందుకు వచ్చిన వైద్యులు సంఘమిత్ర, సుదీప్ బృందానికి, హీలింగ్ ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయికుమార్, డీఎస్పీ చంద్రబాను పాల్గొన్నారు.

## ఇంటినెంబర్ల కేటాయింపును సద్వినియోగం చేసుకోవాలి

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



ఇల్లెందు పురపాలకం పరిధిలో ఇంటి నెంబర్లు లేని వారికి ఇంటి వద్దకే వచ్చి ఇంటినెంబర్లను కేటాంచే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టామని ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, కమిషనర్ సీహెచ్.శ్రీకాంత్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని 12, 13వార్డులలో ఇంటినెంబర్లు లేని వారికోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యాంపులో ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఇంటి నెంబర్లు లేని వారు తమ ధృవీకరణ పత్రాలను అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. వార్డులలో ఏర్పాటు చేసే క్యాంపులో తమ దరఖాస్తులను పరిశీలించి ధృవీకరణ పత్రాలు సరిగా ఉంటే వెంటనే ఇంటి నెంబర్లను కేటాయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కడకంచి పద్మ, నాయకులు మడుగు సాంబమూర్తి, సిలివేరు సత్యనారాయణ, కడకంచి వీరస్వామి, పెద్దినేని హరినాథ్‌బాబు, రాకేశ్, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో పాపారావు మృతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : మండల పరిధిలోని బట్టిగూడెం గ్రామంలో సీపీయం పార్టీ సానుభూతి పరుడు మడకం పాపారావు (65) అనారోగ్యంతో మృతిచెందాడు. మృతదేహాన్ని సీపీయం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య, పలువురు నాయకులు సందర్శించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, కొర్సా చిలకమ్మ, మడకం మహేంద్రనాథ్, మడకం లక్ష్మీ, ముర్రం వీరభద్రం, సరియం సీతారామయ్య, పాల్గొన్నారు.

# ఇంటివద్ద నుండే బాక్సులతో మధ్యాహ్న భోజనం

## మధ్యాహ్న భోజన వర్కర్ల సమ్మెతో విద్యార్థుల ఇక్కట్లు

దమ్మపేట రూరల్, డిశంబర్ 17, ప్రభాతవార్త :

మధ్యాహ్న భోజన వర్కర్లు తమ న్యాయమైన కోర్కెలను ,సమస్యలను తీర్చాలని గత రెండు రోజులుగా చేస్తున్న నిరసనల వలన పాఠాశాలల్లోని విద్యార్దులు తీవ్ర ఇబ్బంధులు ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజు మధ్యాహ్న భోజనం పాఠశాలలోనే తీసుకునే విద్యార్దులకు రెండు రోజులుగా భోజనం లేక పోవడంతో వారి వారి ఇండ్ల వద్దనుండే క్యారేజ్ బ్యాక్సుల ద్వారా భోజనం తీసుకు వస్తూ పాఠశాలల్లో విద్యార్దులు భోజనం చేశారు. దీని వలన విద్యార్దులకు చాలీ చాలని ఆకలితో సాయంత్రం వరకు అర్ధాకలితో అలమటిస్తూ , పాఠాలపై శ్రద్ద కనబరచలేక పోతున్నారని విద్యార్దుల తల్లిదండ్రులు ఆరోపించారు. ఐతే మధ్యాహ్న భోజన వర్కర్లకు సరైన జీతాలు లేక, గుర్తింపు లేక అనేక ఇబ్బంధులు ఎదుర్కొంటున్నట్లు స్థానికంగా ఉన్న



అధికారుల దృష్టికి పులమార్లు తీసుకువెళ్ళినప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేదని వర్కర్లు తీవ్ర నిరాశకు గురవుతున్నారు.ప్రతి రోజు విద్యార్దులకు మెరుగైన భోజన వసతులను ,సౌకర్యాలను కల్పించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మధ్యాహ్న భోజన వర్కర్లు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయమై జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల విద్యార్దులు గత రెండు రోజులుగా మధ్యాహ్న భోజనం లేక ఇంటివద్దనుండే బాక్సులు తీసుకువెళుతున్నారని తల్లిదండ్రులు విసుగుచెందుతున్నారు. ప్రతి పాఠశాలలో నిత్యం మధ్యాహ్న భోజన వర్కర్లు పడే అవస్థలు చెప్పనలవి కాదని వర్కర్ల సంఘం పేర్కొంటుంది. భోజన తయారీకి సరిపడు వంట నిర్మాణ గదులు లేక, వంట గ్యాస్ లేక, కట్టెలతో అనేక విదాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యవసరాలనుండి నిత్యం ఉపయోగించే కూరగాయల కొనుగోలు వరకు పెట్టుబడులు పెట్టి అప్పులుపాలౌతున్నట్లు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. కోడి గ్రుడ్డు ధరలు రోజు రోజు కి పెరుగుతుంటే అప్పులు చేయలేక అనేక ఆర్థిక ఇబ్బంధులు ఎదర్కొంటున్నట్లు నిరాశ చెందారు. ఈ క్రమంలో గత రెండు రోజులుగా విద్యార్దులకు మధ్యాహ్న భోజనం లేక ఇబ్బంధులు పడే సరికి సర్దుబాటు చర్యలు చేస్తూ అధికారులు కాలయాపన చేస్తున్నారని , వెంటనే వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.

# చేతులకు సంకెళ్ళతో బిఆర్ఎస్ నాయకుల నిరసన

*-లగచర్ల రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి- లగచర్ల రైతులకు బిఆర్ఎస్ అండగా ఉంటుంది*

*-రైతులను కాపాడాలంటూ అంబేద్కర్ విగ్రహానికి వినతి -పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు*

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:

లగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టడమే కాకుండా వారిపై థర్డ్ డిగ్రీ ఉపయోగించి జైలో పెట్టడాన్ని నిరశిస్తూ నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో మంగళవారం బిఆర్ఎస్ నాయకులు చేతికి సంకెళ్ళు దరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన





మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందని, రేవంత్‌రెడ్డి తన కుటుంబ సభ్యుల కోసం లగచర్ల గిరిజనులను హింసకు గురిచేస్తున్నారని అన్నారు. అక్కడ రైతులు తమ భూములు ఇవ్వమని అంటుంటే వారిపై అక్రమ కేసులు పెట్టి థర్డ్ డిగ్రీ ఉపయోగించి జైల్లో పెట్టడం దిక్కుమాలిన చర్యగా అభివర్ణించారు. ఇటీవల జైల్లో ఉన్న ఓ రైతుకు గుండెపోటు రాగా వైద్యశాలకు ఆ రైతన్నను బేడీలు వేసి తీసుకువెళ్ళడం చాలా బాధాకర అన్నారు. ప్రజలు ఎన్నుకునేది పాలించడానికి కాని హింసించడానికి కాదని కనీసం మానమత్వం లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని మెచ్చా పేర్కొన్నారు. కెటిఆర్‌ని అరెస్టు చేయాలని చూస్తున్నారని అది మీ తరం కాదని హెచ్చరించారు. వెంటనే రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేసి వారిపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, టౌన్ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, యుఎస్ ప్రకాషరావు, సంకా ప్రసాద్, మోహన్‌రెడ్డి, ఫణీంద్ర, అంకత ఉమామహేశ్వరావు, అబ్దుల్ జిన్నా, బజారయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టులకు మరమ్మత్తులు చేయాలి

దమ్మపేట, డిసెంబర్ 17 ప్రభాతవార్త:



అశ్వారావుపేట నియోజకవర్గంలో గల ప్రాజెక్టులకు మరమ్మత్తులు చేయాలని నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ చంద్రుగొండ మండలంలోని జలగం వెంగలరావు ప్రాజెక్టు పూర్తిగా ద్వంసమైందని పేర్కొన్నారు. దీంతో ప్రాజెక్టు కింద ఆయకట్ట ఎక్కువగా ఉందని కావున రైతులు ఇబ్బందులు పడకుండా మరమ్మత్తులు చేయాలని కోరారు. అదే విధంగా అశ్వారావుపేట మండలంలోని పెదవాగు ప్రాజెక్టు వరదలకు దెబ్బతిందని దానిని సైతం మరమ్మత్తులు చేయాలని జారె కోరారు. దీనిపై స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ సాధ్యమైనంత త్వరగా మరమ్మత్తులు చేపడతామని హామీ ఇచ్చారు.

## అనంతారంలో హెల్త్ క్యాంపు ఏర్పాటు

జూలూరుపాడు, డిసెంబర్ 17 - ప్రభాతవార్త:

మండల పరిధిలోని అనంతారం గ్రామంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఎక్కువగా పెరగడం వలన వయసుతో సంబంధం లేకుండానే కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఎక్కువ అవ్వడం వలన మంగళవారం హెల్త్ క్యాంప్ నిర్వహించారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఎక్కువ అవ్వడానికి గల కారణాలు గురించి తెలుసుకొని రక్తపు నమ్మూనాలు సేకరించి కిడ్నీ పరీక్షలు నిర్వహిం చారు. ఈ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కిడ్నీ బాధితులు ఎక్కువ పెరగడానికి కారణాలు మొదటిది జన్యు లోపాలు రెండోవది మన త్రాగే నీరులో క్లోరైడ్ ఫ్లోరైడ్ భారమూలకాలైనటువంటి లీడ్ లిథియం వంటి వాటి గురించి నీటి నమూనాలను సేకరించి వాటిలో ఎటువంటి కలుషితమైనటువంటి నీరు లేదని నిర్ధారించడం జరిగింది. ప్రజల జీవన విధానము జీవనశైలి ఆహారపు అలవాట్లు మద్యం ఎక్కువగా సేవించడం మాంసం ఎక్కువగా తినడం కొలెస్ట్రాల్ ఎక్కువగా తీసుకోవడం బేకరీ, జంక్ ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం వంటి వాటి గురించి కిడ్నీ సమస్యలు ఎక్కువ అయ్యే అవకాశం ఉంది.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



దమ్మపేట ,ఏజెన్సీ, డిసెంబర్ 17 ప్రభాతవార్త:

సీఎం ఆటల పోటీల్లో భాగంగా మంగళవారం జిల్లా స్థాయి లో జరిగిన ఆటియ,భాటియా పోటీలలో దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చూపి ప్రథమ బహుమతి గెలుచుకోవడం తోపాటు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో ఉపాధ్యాయురాలు పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు. ఈ పోటీలలో హర్షవర్ధన్, తేజ, లక్ష్మీ సోమశేఖర్, కార్తికేయ గుప్త, కార్తీక్, సంతోష్ , అశోక్ లో పాల్గొన్నారు.

## శీమకుర్తి రామలింగం నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా

అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త:



మండల కేంద్రం అశ్వారావుపేటకు చెందిన ప్రముఖ ఆర్యవైశ్యులు శీమకుర్తి రామలింగం గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి మెచ్చా నాగేశ్వరరావు మంగళవారం రామలింగం భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు యుఎస్ ప్రకాషరావు, జల్లిపల్లి శ్రీరామమూర్తి, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌ల తుది జాబితా ప్రచురణ



దమ్మపేట, డిసెంబర్ 17 ప్రభాతవార్త:

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండలంలోని పోలింగ్ బూత్‌ల తుది జాబితాను ప్రచురించడం జరిగింది. భద్రాద్రి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆమోదం పొందిన గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మండలంలోని ఫైనల్ పోలింగ్ బూత్‌లను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రచురించారు. మొత్తం మండలంలోని 31 గ్రామ పంచాయతీలకు గాను 290 పోలింగ్ బూత్‌లను కేటాయించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, ఎంపిఓ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

*నేలకొండపల్లి, డిసెంబర్ 17 (ప్రభాతవార్త:*

పైనంపల్లి టోల్ గేట్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన తిరుమలపురంతండాకు చెందిన భూక్య లాక్య (70) అనే వృద్ధుడు మంగళవారం వైద్య చికిత్సల కోసం హైదరాబాద్ తీసుకు వెళ్తుతుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. గత సోమవారం భూక్య లాక్య తిరుమలాపురంతండా నుండి తన పొలంకు నడిచి వెళుతూ పైనంపల్లి టోల్ గేట్ వద్ద రోడ్డు దాటుతుండగా ఖమ్మం నుంచి కోదాడ వైపుకు అతివేగంగా వెళుతున్న డిసియం వ్యాను బలంగా ఢీకొట్టడంతో తలకు,కాళ్ళు,చేతులకు తీవ్రంగా గాయలైనాయి. తీవ్రంగా గాయపడిన భూక్య లాక్యను 108 అంబులెన్స్ వాహనంలో నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాథమిక హాస్పిటల్ కు తరలించి ప్రథమ చికిత్స చేయించి ఖమ్మం ప్రభుత్వహాస్పిటల్ కు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం మంగళవారం అంబులెన్స్ వాహనంలో హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు పోలీసులు చెప్పారు. మృతుడి కుమారుడు కోటేశ్వరరావు పిర్యాదు మేరకు నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్ కేసు నమోదు చేసుకు దర్యాప్తు చేస్తున్నారు.

# సెమీ క్రిస్టమస్ సందర్భంగా మల్లు నందిని శుభాకాంక్షలు



*బోనకల్, (ప్రభాతవార్త,*

బొనకల్ మండలం కేంద్రంలో శాంతి నిలయం నందు మానసిక బోనకల్. ,దివ్యాంగుల పిల్లలు తో కలిసి సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ..డీప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క .. సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ ..మల్లు నందిని విక్రమార్క .. ముందుగా ప్రార్థన చేసి కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు వారితో పాటు వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# అక్రమ అరెస్టులను ఖండించండి

*తల్లాడ, డిసెంబర్ 17, (ప్రభాతవార్త*



వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయితీ కార్మికుల జేఏసి ఆధ్వర్యంలో ఛలో అసెంబ్లికు వెళుతున్న గ్రామపంచాయితీ కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ లలో నిర్బందించడం దుర్మార్గమైన చర్య అని టియు సిఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు డి. శ్రీనివాసరావు ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరించి వారి వేతనాలు, పెండింగ్ లో ఉన్న వేతనాలు చెల్లించి, ఉద్యోగ భద్రత కల్పించాలని, అక్రమంగా నిర్బందించిన గ్రామపంచాయితీ కార్మికులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కూలీ పనులకు వచ్చి విద్యుత్‌షాక్‌తో మృతి

*తల్లాడ, డిసెంబర్ 17, (ప్రభాతవార్త*



ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లాకు చెందిన ఓ యువకుడు విద్యుత్‌షాక్‌కు గురై మృతిచెందాడు. కొత్తగూడెం వెళ్ళే ప్రధాన రహదారిలో నూతనంగా వెంచర్ నిర్మాణ పనులు జరుగుతుండగా పల్నాడు జిల్లాకు చెందిన అరుగుల వెంకటేశ్వర్లరావు (35) డ్రైనేజీ పనులు చేస్తుండగా మిల్లర్‌తో కంకర కలుపుతున్న యంత్రం పైన ఉన్న 11 కెవి విద్యుత్ తీగలకు తాకడంతో వెంకటేశ్వర్లరావుకు తీవ్ర గాయాలు కాగా స్థానిక పీహెచ్‌సికు తరలించి, మెరుగైన చికిత్స కోసం ఖమ్మం తరలిస్తుండగా మృతిచెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలోనేత్రదానం



*వైరా, డిసెంబర్17,(ప్రభాతవార్త:*

వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డులో నివాసం ఉంటున్న చిట్యాల పుల్లయ్య మంగళవారం ఉదయం ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన నేత్రాలను ఖమ్మ నేత్రనిధికి దానం చేసేందుకు లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ప్రోత్సాహంతో కుటుంబ సభ్యులు .అంగీకరించారు. దీంత ఖమ్మం నేత్రనిధి వైద్యులు కోటేశ్వరరావు నేత్రాలను సేకరించారు. నేత్రదానంకు అంగీకరించిన కుటుంబ సభ్యులను పలువురు అభినందించారు. ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ నేత్రదానం చేయాలని, ఒక నేత్రదానం ఇద్దరి నుండి నలుగురు అంధులకు కంటిచూపు ప్రసాదిస్తుందని, మరణానంతరం 6 నుండి 8 గంటల్లోగా నేత్రదానం చేయాలని, నేత్రదానం అనగా నల్లటి కనుగుడ్డుపై ఉండే పల్చటి పొరను దానం చేయడం మాత్రమే అన్నారు. కనుగుడ్డును పూర్తిగా తీయరని తెలిపారు. పుల్లయ్య కుటుంబ సభ్యులను డాక్టర్ కాపా మురళీకృష్ణ, శ్యామ్‌బాబు పరామర్శించారు. పుల్లయ్య పార్థివదేహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి హాస్పిటల్ నిర్వాహకులు జిఎస్టీ కోఆర్డినేటర్, వుంద్రు శ్యామ్‌బాబు, స్థానికులు దార్న రాజశేఖర్, కట్టా నర్సింహారావు, సాయిబాబా మందిరం కోశాధికారి లగడపాటి బోస్ పాల్గొన్నారు.

# చిట్యాల పుల్లయ్యకు ఘన నివాళులు

*వైరా, డిసెంబర్17,(ప్రభాతవార్త:*

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండల బిసి సెల్ అధ్యక్షులు చిట్యాల పుల్లయ్య మంగళవారం ఉదయం ఆకస్మికంగా మృతి చెందారు. పుల్లయ్య పార్థివదేహానికి తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వాసిరెడ్డి



రామనాథం, నియోజకవర్గ ఇంచార్జి చెరుకూరి చలపతిరావు, వైరా మండల అధ్యక్షులు కిలారు సురేందర్, పట్టణ అధ్యక్షులు మన్నేపల్లి ప్రదీప్, తెలుగు యువత అధ్యక్షులు నూకవరపు అయ్యప్ప చౌదరి, మందడపు మధుసూదన్ రావు, వెంకటేశ్వరరావు, మేదరమెట్ల పూర్ణచంద్రరావు ఘనంగా నివాళులు అర్పించారు. 40 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీకి సేవలందిస్తూ పార్టీ కృషికి బలోపేతానికి ఎంతో కృషి చేసిన పుల్లయ్య ఆకస్మిక మరణం బాధాకరమని తెలుగుదేశం పార్టీ ఒక మంచి కార్యకర్తను కోల్పోయిందని వారరు అన్నారు. అనంతరం పుల్లయ్య కుటుంబ సభ్యులను తెలుగుదేశం పార్టీ నాయకులు పరామర్శించి ఓదార్చారు.

# పుల్లయ్య మరణం బాధాకరం

*వైరా, డిసెంబర్17,(ప్రభాతవార్త:*

వైరా షిరిడి సాయిబాబా మందిరం ఆఫీస్ ఇంచార్జి చిట్యాల పుల్లయ్య మంగళవారం ఉదయం గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు. సాయిబాబా మందిరం భక్తుడైన పుల్లయ్య మరణించడం పట్ల మందిర చైర్మన్ పొడపాటి నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మందిరంలో భక్తులకు గత పది సంవత్సరాలుగా సేవలందిస్తూ వారి మన్ననలు పొందిన పుల్లయ్య లేని లోటు పూడ్చలేనిదని ఆయన మరణం నన్ను ఎంతో బాధించిందని తెలిపారు. కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. సంతాపం తెలియజేసిన వారిలో పదో వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత సాయిబాబా మందిరం కోశాధికారి లగడపాటి బోస్ సభ్యులు మాదినేని దుర్గాప్రసాద్, తల్లపురెడ్డి గోపాలకృష్ణారెడ్డి, నల్లమోతు వెంకటేశ్వరరావు, వరసిద్ధి వినాయక మందిరం చైర్మన్‌పుప్పాల అనంతరామయ్య, సెక్రటరీ మాదినేని లక్ష్మణరావు, కోశాధికారి రంగా సత్యనారాయణ, పులి కృష్ణార్జునరావు, రేచర్ల పుల్లయ్య, కట్ల రంగారావు, కట్ల సంతోష్, ఏదునూతల బుచ్చిరామారావు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కట్టా కృష్ణార్జున్‌రావు, వనమా విశ్వేశ్వరరావు, నూకల ప్రసాదరావు, అనంత వెంకటేశ్వరరావు, బొర్రా రాజశేఖర్, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్‌చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, దార్న రాజశేఖర్, మిట్టపల్లి నాగి, ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, వుంద్రు శ్యామ్‌బాబు, చింతోజు నాగేశ్వరరావు, అబ్బూరి రమేష్, లగడపాటి ప్రభాకర్‌రావు తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# అక్రమంగా మట్టిని తరలిస్తే చర్యలు తప్పవు : ఎమ్మార్వో

*కారేపల్లి,డిసెంబర్ 17 (ప్రభాతవార్త*



మండలంలోని చెరువులు,కుంటలలో నీళ్లను వేసవి పంటల సాగు కోసం అనుమతులు లేకుండా ఎవరైనా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నీటిపారుదల శాఖ డిఈ భానోత్ వెంకట్ నాయక్ హెచ్చరించారు.కారేపల్లి తాసిల్దార్ సంపత్ కుమార్ తో కలిసి ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు.నీళ్ల కావాలని రైతులు తమకు దరఖాస్తులు చేసుకుంటున్నట్లు చెప్పారు.చెరువులు కుంటలో నీళ్ల తక్కువగా ఉండటం వలన అనుమతులు ఇవ్వడం లేదన్నారు.అదేవిధంగా అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపిన వాహనాలను సీజ్ చేసి కేసులు పెడతామన్నారు.వారి వెంట నీటిపారుదల శాఖ ఏఈలు అప్పారావు,నాగయ్య, రాజీవ్ గాంధీ లు ఉన్నారు.

# ఘనంగా అయ్యప్పస్వాముల ఇరుముడి



*కారేపల్లి,డిసెంబర్17. (ప్రభాత వార్త*

మండల పరిధిలోని భీక్య తండా గ్రామంలో అయ్యప్పస్వామి మాలధారణ ఇరుముడి కార్యక్రమం గురుస్వామి భూక్య రాజేష్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ గోపయ్య సమేత తిరువతమ్మ అమ్మవారి ఆలయంలో 16మంది అయ్యప్ప భక్తులు ఇరుముడి కార్యక్రమం అంగరంగవైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అజ్మీర వీరన్న, శంకర్,వాంకుడొత్ సంద్యా,అజ్మీరా నాగేష్,వాంకుడొత్ వినయ్,స్వాములు వాంకుడొత్ చందర్ స్వామి,భూక్య రాంకి స్వామి, వాంకుడొత్ కిరణ్ స్వామి,మోహన్ స్వామి,హరి స్వామి, పల్తియా శ్రీను స్వామి ,బాణోత్ మంగిలాల్ స్వామి , పల్తియా లక్ష్మన్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# లెక్టర్కు సమస్యలను వివరించిన గౌసుద్దీన్.

*కారేపల్లి డిసెంబర్ 17 (ప్రభాతవార్త*

మండల పర్యటనకు విచ్చేసిన ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామిల్ఖా



కారేపల్లిలోని పలు సమస్యలను మైనార్టీ నాయకులు గౌసిద్దిన్ వివరించారు. ప్రధానంగా ప్రజలు కోతుల బెడద,వీధి కుక్కల సంచారంతో నానా ఇబ్బందులు పడుతున్నారని వివరించారు అధికారుల సైతం పట్టించుకోవడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.మూగ జీవాలను నియంత్రించడానికి గర్భని రథక టీకాలను వేసే ప్రయత్నం చేవడతామని, అలాగే కారేపల్లి మండల అభివృద్ధి సైతం ప్రత్యేక నిధులు కేటాయిస్తామని కలెక్టర్ తెలిపారు.

## లగచర్ల ఘటనపై బీఆర్ఎస్ నిరసన



*పెనుబల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త*

బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు పెనుబల్లి మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు లగచర్లలో అమాయక గిరిజనులపై జరిగిన దాడికి నిరసనగా, అక్రమ అరెస్టను, వారికి బేడీలు వేసి థర్డ్ డిగ్రీ ఉపయోగించడాన్ని ఖండిస్తూ, నిరసనను తెలిపిన వినతిపత్రం సమర్పించారు. లగచర్ల రైతుల మీద పెట్టిన కేసులను ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు, కొప్పుల గోవిందరావు, పసుమర్తి వెంకటేశ్వరరావు, మందడపు అశోక్‌కుమార్, భూక్య ప్రసాద్, తాళ్ళూరి శేఖర్‌రావు, బెల్లంకొండ చలపతిరావు, పొట్లపల్లి ప్రసాద్, మల్లెల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన బీఆర్ఎస్ నేతలు



*కల్లూరు, డిసెంబర్ 17, ప్రభాతవార్త*

లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారి పైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్ళల్లో నిర్భందించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆదేశానుసారం సత్తుపల్లి నియోజకవర్గంలోని కల్లూరు మండల బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్, మాజీ రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్, సీనియర్ నాయకులు డాక్టర్ లక్కినేని రఘు, మాజీ సొసైటీ చైర్మన్ పెద్దబోయిన మల్లేశ్వరరావు, సీనియర్ నాయకులు మేకల కృష్ణ, మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ కమ్లి, పుసులూరి శ్రీనివాసరావు, నున్నా వెంకటయ్య, కొరకొప్పు ప్రసాద్, మాజీ సర్పంచ్ కుక్కా అంజన్‌రావు, కువ్వారపు విజయరావు, ఎస్టీ సెల్ సీనియర్ నాయకులు అజ్మీర జమలయ్య, బానోత్ కృష్ణ, బుర్రి నరసింహారావు, ఎస్సీ సెల్ నాయకులు బొక్కా వెంకటేశ్వర్లు, సోషల్ మీడియా ప్రతినిధులు కిరణ్, దార్ల నరసింహారావు, ఖమ్మంపాటి రమేష్, ఇర్ఫాన్, రామవరపు ప్రసాద్, బండి వెంకట నరసింహారావు, బొల్లం వెంకటేశ్వర్లు, జానపాటి రామారావు, జాగర్లమూడి మౌర్య, రామారావు, జానీ పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ కార్మికులను వెంటనే విడుదల చేయాలి

*తల్లాడ, డిసెంబర్ 17, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అక్రమంగా అరెస్ట్ చేసిన గ్రామపంచాయితీ కార్మికులను వెంటనే విడుదల చేయాలని టియుసిఐ ఖమ్మం జిల్లా నాయకులు ఎస్‌కె. లాల్‌మియా డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన తల్లాడలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరా పార్కు దగ్గర ధర్నాకు పర్మిషన్ ఇచ్చి కార్మికులను అరెస్ట్ చేయడం సిగ్గుచేటన్నారు. అరెస్టు చేసిన పంచాయితీ కార్మికులను, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ బ్రాంచ్ అధ్యక్షులు పఠాన్ నాగుల్‌మీరా, పిచ్చయ్య, రాంబాబు, రామకృష్ణ, నాగరాజు, అశోక్, నవీన్ భాష తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల అరెస్టు అప్రజాస్వామికచర్య.. శరత్

*సత్తుపల్లి డిసెంబర్ 17 ప్రభాత వార్త*




రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు కనీస వేతనాలు చెల్లించాలని ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని డిమాండ్తో, మంగళ వారం చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించడానికి హైదరాబాదు వెళుతున్నటువంటి కార్మికులను రాష్ట్రవ్యాప్తంగా అరెస్ట్ చేయటం ఆ ప్రజాస్వామికచర్యని, దీనిని ప్రజలు ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ఏ శరత్ పిలుపునిచ్చారు. అధికారానికి రాకముందు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రామపంచాయతీ కార్మికులను పర్మనెంట్ చేస్తామని వారికి న్యాయబద్ధమైన శాలరీలు చెల్లిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత, నిర్లక్ష్యం చేస్తూ వారి గురించి పట్టించుకోకుండా ఉండటం సరైనది కాదని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కార్మిక వర్గానికి సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని శరత్ డిమాండ్ చేశారు. గ్రామాలలో నిత్యం పరిశుభ్రంగా ఉంచేటువంటి కార్మికులకు, కనీస వేతనాలు కూడా చెల్లించకపోవడం అనేది సరికాదని వారు అన్నారు. అరెస్టు చేసిన కార్మికులనువెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

## బాడీ బిల్డింగ్ పోటీలో సత్తుపల్లి యువకుని ప్రతిభ.



*సత్తుపల్లి డిసెంబర్ 17 ప్రభాతవార్త ..*

ఈ నెల 15 , 16 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడలో ఎన్టీఆర్, కృష్ణ జిల్లాల స్థాయిలో జరిగిన బాడీ బిల్డింగ్ పోటీలో సత్తుపల్లి కి చెందిన కంచేటి కోటేశ్వరరావు తన ప్రతిభతో మెమొంటో, సర్టిఫికెట్ సాధించారు. 60 కిలోల విభాగంలో ఈ బహుమతులు సాధించి సత్తుపల్లి కి పేరు తెచ్చారు. ఎన్టీఆర్ జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ నిర్వాహకులు ఈ సందర్భంగా కోటేశ్వరరావును అభినందించారు. కోటేశ్వరరావు సత్తుపల్లి జేవిర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కోటి గ్రౌండ్ ఫిట్నెస్ సెంటర్ (కే జి ఎఫ్) నిర్వాహకునిగా ఫిట్నెస్ మీద అందరికి శిక్షణ ఇస్తున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే ను పరిశీలించిన మండల ప్రత్యేక అధికారి



*వేంసూర్.డిసెంబర్ 17 ప్రభాతవార్త.*

వేంసూర్ మండలం లో ని మర్లపాడు గ్రామపంచాయతీ లో ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే ను సర్వేకు కేటాయించబడిన మండల ప్రత్యేక అధికారి ., మెప్మా పీడీ మహేందర్ రెడ్డి జరుగుతున్న సర్వేను పరిశీలించి సకాలంలో సర్వేను పూర్తి చేయవలసిందిగా సూచించారు.అదేవిధంగా మండలంలో జరుగుతున్న సర్వే రక్త ప్రగతిని అడిగి తెలుసుకుని సకాలంలో మండలంలో సర్వేను పూర్తి చేయవలసిందిగా సూచించారు.ఈ కార్యక్రమంలో సర్వే మండల ప్రత్యేక అధికారి మెప్మా పీడీ మహేందర్ రెడ్డి ఎంపీడీవో నాగేశ్వరరావు, ఎంపీఓ రంజిత్ కుమార్ మరియు పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేసిన డాక్టర్



*సత్తుపల్లి డిసెంబర్ 17 ప్రభాత్ వార్త*

సత్తుపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ సమీపంలో ఏం చేసియున్న శ్రీ మెట్ట ఆంజనేయస్వామి దేవాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మంగళవారం ప్రత్యేక పూజలుచేశారు. డాక్టర్ మట్టా దయానందుకు ఆలయ కమిటీ సాదరంగా స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. .అనంతరం సత్తుపల్లి పట్టణ రజక సంఘం అధ్యక్షులు విరివాడ నాగభూషణం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు..ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ఖమ్మం జిల్లా బిసి సంఘం అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, మైనార్టీ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాషా, జిల్లా కిసాన్ సంఘం ఉప అధ్యక్షులు మానుకోట ప్రసాద్,మట్టా చెన్నారావు,కార్యకర్తలు, పాల్గొన్నారు..

## ప్రభుత్వ హాస్పటల్ ను మెరుగుపరచండి: పి ఓ డబ్ల్యు

*సత్తుపల్లి డిసెంబర్ 17 ప్రభాతవా ర్త*



ప్రభుత్వ హాస్పిటల్స్ ను ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అన్నిరకాలుగా మెరుగుపరచాలని, ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ లో ఫీజులు అరికట్టాలని ప్రగతిశీల మహిళా సంఘం ( పి ఓ డబ్ల్యు )జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి, ప్రగతిశీల యువజన సంఘం డివిజన్ ( పి వై ఎల్ )అధ్యక్షుడు కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సత్తుపల్లి రామచంద్రయ్య భవనంలో మంగళవారం మహిళ యువజన సంఘాల జాయింట్ సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్ లో ఫీజుల వసుల విషయంలో ప్రభుత్వం ఎందుకు నిర్ణయించడం లేదని, ఫీజులు ఇష్టరాజ్యంగా వసూలు చేస్తుంటే అరికట్టడం లేదని, ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలప్రతం చేసేందుకు ప్రభుత్వాలు కృషి లేకుండా పోతుందని వారు అన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్ ఫీజులు దోపిడి ని ఆ రికట్టాలని,టెస్టులో మందుల పేరుతో ఇష్టం వచ్చినట్లు ఫీజులు వసూలు చేస్తున్నారని, మెడికల్ మాఫియాని అరికట్టాలని, ప్రభుత్వ హాస్పిటల్ ఖాళీగా ఉన్న డాక్టర్స్ నర్సులు ల్యాబ్ టెక్నీషియన్స్ పోస్టుల భర్తీ చేయాలని, ప్రభుత్వ హాస్పిటల్ లో అన్ని రకాల వైద్య పరీక్షలు సౌకర్యాలు కల్పించాలని, ప్రాథమిక, ఏరియా హాస్పిటల్ లో వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలని ప్రభుత్వ హాస్పిటల్లో మోనికసలు కల్పించాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు,వెంకట నరసమ్మ,పరిమళ, వెంకటమ్మ,పుల్లమ్మ, ప్రగతిశీల యువజన సంఘం డివిజన్ నాయకులు రాంబాబు, అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రవాణాను అరికట్టేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టండి

### -వాహనాల తనిఖీలు ముమ్మరం చేయండి
### -వృద్ధ దంపతుల హత్య కేసును చేధించిన పోలీసులను అభినందించిన సిపి

*నేలకొండపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త:*
రాష్ట్ర, జిల్లా సరిహద్దుల ద్వారా జరిగే అక్రమ రవాణాను అరికట్టేందకు పోలీసులు స్పెషల్‌డ్రైవ్‌ను నిర్వహించాలని, వాహనాల



తనిఖీలు ముమ్మరం
చేయాలని ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ ఆధేశించారు. మంగళవారం నేలకొండపల్లి పోలీసు స్టేషన్‌ను ఆయన సందర్శించారు. పోలీసు స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు, జనరల్ డైరీ రికార్డులను, పోలీసు



స్టేషన్ పరిసరాలను ఆయన పరిశీలించారు.
పిటిషన్ విచారణలకు సంభందించి ఆయన సిబ్బందితో మాట్లాడారు. పోలీసు స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన
సమయం, డిసి షీట్, సస్పెక్ట్ షీట్‌లు, ఎన్‌బిడబ్లూ్య అమలు, సిసిసి పిటిషన్‌లు, పెండింగ్ అంశాలను ఆయన పరిశీలించారు. ఇటీవల నేలకొండపల్లిలో వృద్ధ దంపతులను పథకం ప్రకారం హత్య చేసిన నిందితులను పట్టుకునేందుకు కేసును ఛాలెంజ్‌గా తీసుకుని చేధించిన నేలకొండపల్లి పోలీసు సిబ్బందికి ఆయన జ్ఞాపికలను అందచేసి అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ మాట్లాడుతూ పకడ్బంది ప్రణాళికతో అందుబాటులో ఉన్న సాంకేతికను వినియోగించి కీలకమైన హత్య కేసును అనతికాలంలోనే చేధించారని ఆయన పోలీసు సిబ్బందిని కొనియాడారు. స్టేషన్‌హౌజ్ మేనేజ్‌మెంట్, పోలీసు స్టేషన్ నిర్వహణ, సెక్టార్ ఆఫీసర్ల బాధ్యతలు, రెగ్యులర్ రోల్‌కాల్ విధిగా అమలు చేయాలని ఆయన సూచించారు. పెట్రోకార్, బీట్ డ్యూటి సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు, పాత నేరస్తుల నివాసాలను, కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి



తెలుసుకున్నారు. ఈ
కార్యక్రమంలో అడిషనల్ డిసిపి ప్రసాద్‌రావు, ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి, సిఐలు సంజీవ్, మురళి, రాజు, నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్,
పలువురు ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగులు వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

### -ఎన్‌జిఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు వెల్లడి

*నేలకొండపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త:*
దివ్యాంగులు వ్యాపార వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకొని ఆర్ధికంగా అభివృద్ధి సాధించాలని ఎన్‌జిఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు వెల్లడించారు. ఎన్‌జిఆర్ ఫౌండేషన్ సహకారంతో నేలకొండపల్లి లోని ఎన్‌జిఆర్ ఫౌండేషన్ కార్యాలయం నందు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ, ఎస్ఆర్‌డిఎస్ ఎనేబుల్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివ్యాంగుల వ్యాపార వృత్తి నైపుణ్య శిక్షణ తరగతులను




మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఏటుకూరి రామారావు మాట్లాడుతూ దివ్యాంగులు సమాజంలో తమకంటూ ప్రత్యేకమైన గుర్తింపుని సాధించి ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఆయన చెప్పారు. వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకుని బ్యాంకులు అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకుని వివిద ఉపాధి మార్గాల ద్వారా ఆర్ధికంగా స్వయం సమృద్ధిని సాధించాలని ఆయన చెప్పారు. వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జిఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కేవి రామిరెడ్డి, జాయింట్ సెక్రటరీ చెరువు నర్సింహారావు, ఈసి మెంబర్ కొంగర నారాయణరావు, బిటిడి జేఏసి చైర్మన్ పివి చలమయ్య, గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డైరక్టర్ సి.చంద్రశేఖర్, కోర్సు డైరక్టర్ ఎస్‌కె. వహీద్‌పాషా, ఎన్.సుదీర్‌కుమార్, కాకర్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లాసంగా జిల్లా క్రాస్ కంట్రీ ఛాంపియన్షిప్..,

*పాల్వంచ టౌన్, డ - ప్రభాతవార్త:*
బద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సంయుక్త అద్వర్యం లో పాల్వంచ చింతలచెరువు లేక్ మీద జరిగిన జిల్లా క్రాస్ కంట్రీ చంపియన్షిప్ ను 6 బటాలిన్ కమెండెంట్ శివ ప్రసాద రెడ్డి ఒలింపిక్ జండా ఊపి పరుగుపందెం ను ప్రారంభించారు. ఈ సందర్భముగా మాట్లడుతూ... క్రీడలవలన పోలిస్ శాఖలో ఉద్యోగాల పొందవచ్చని తెలిపారు .ఈ కార్యక్రములో కొత్వాల శ్రీనివాస రావు రాష్ట్ర



అదికారి ఎం.పర2ధామరెడ్డి విజేతలకు మెడల్స్ మరియు మెరిట్ సర్టిఫికెట్లు అందచేశారు ఈ సందర్భము గా మాట్లడు తూ జిల్లా కలెక్టరు

ఒలింపిక్ అసోసియేషన్ అద్యక్చులు డాక్టరు జి .యుగంధరెడ్డి గారు మాట్లడు తూ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అన్ని క్రీడలను ఒక్క తాటిపై వచ్చి క్రీడల అభివృద్ధి వైపు పయనిస్తువని తెలిపారు ..ఈ కార్యక్రము లో జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ కార్యదర్శి కె.మహిధర్ జిల్లా టీం ఈ నెల 22 న నాగర్కర్నూర్ కు పంపుతామని తెలిపారు .ఈ కార్యక్రం లో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి ర్ .రాజెందర్ ప్రసాద ,జిల్లా అథ్లెటిక్స్ చిఫ్ కోచ్ పి .నాగేందర్ ,కోచ్ లు గిరి ప్రసాద



మార్కెఫెడ్ చైర్మన్ మాట్లడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల కు పెద్దపీట వేస్తుందని దానిలో భాగంగా సీఎం కప్ క్రీడలు ప్రతిస్టముగా నిర్వహిసిందని తెలిపారు .ఈ కార్యక్రము లో జిల్లా క్రీడల



జిటిష్ వ్ పటెల్ గారు జిల్లా క్రీడలు అభివృద్ధి కి కృషి చేస్తున్నారని వారి అద్వర్యం లో జిల్లా లో క్రీడల అభివృద్ధి వేగవంతం ఐయిందని అన్నారు .ఈ సభకు ఆద్యక్త త వహించిన జిల్లా



,ఇందు ,అక్బర్ ,వెంకట్ ,నాగరాజు క్రీడలు నిర్వహించరు .




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన భీమిరెడ్డి



*కూసుమంచి, డిసెంబర్ 17 (ప్రభాతవార్త) :*
నాణ్యతా ప్రమాణాలు పాటించి సీసీ రహదారులు నిర్మించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం లోక్యాతండా గ్రామంలో రూ.15లక్షల నిధులతో మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణ పనుల ప్రారంభించినఅనంతరం మాట్లాడుతూ మంత్రి పొంగులేటి మంజూరు చేసిన సీసీ రహదారులు మంచి నాణ్యతా ప్రమాణాలు పాటించి నిర్మించాలని, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. మంత్రి పొంగులేటి నిధులు కేటాయించి తండాలు, గ్రామాలలో పనులు ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎండీ హాఫీజుద్దీన్, కంచర్ల జీవన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డియా సెట్రాంనాయక్, లోకా నాయక్, లోక్యాతండా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీచర్లు లేక ఇబ్బంది పడుతున్నాం..




*కూసుమంచి, డిసెంబర్ 17 (ప్రభాతవార్త) :*
టీచర్లు ధర్నాలు, సమ్మెలు చేయడంతో తమ చదువులు సక్రమంగా సాగడంలేదని, సిలబస్ విషయంలో ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థినులు వాపోతున్నారు. కూసుమంచి మండల పరిధి గట్టుసింగారం గ్రామపంచాయతీ పరిధి కేజీబీవీ విద్యాలయంలో మంగళవారం విద్యార్థినులు ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని గత వారం రోజులుగా విధులకు హాజరుకావడంలేదని, దానికారణంగా తమకు పాఠాలు చెప్పేవారు లేక ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ చదువులు సక్రమంగా సాగాలంటే తమ టీచర్లు వెంటనే విధులకు హాజరయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. సిబ్బంది సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించి తమ పిల్లలకు న్యాయం చేయాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## వరికొయ్యలు కుళ్లిపోవాలంటే వేస్ట్ డీకంపోజర్ ద్రావణం వాడాలి : ఏవో

*కూసుమంచి, డిసెంబర్ 17 (ప్రభాతవార్త) :*
వరికొయ్యలు తగులబెట్టిచోట, అలాగే వరికొయ్యలు త్వరగా కుళ్లిపోవాలంటే వేస్ట్ డీకంపోజర్ ద్రావణం తయారివిధానం గురించి మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి రైతులకు సూచించారు. మంగళవారం వ జుజ్జులరావుపేట గ్రామంలో వేస్ట్ డీకంపోజర్ ద్రావణం తయారీ విధానాన్ని ఏఈవో మానస, సాయిరాంలతో కలిసి మాట్లాడుతూ రైతులు అక్కడక్కడ వరికొయ్యలు తగులబెట్టినారని అక్కడ భూమి నిస్సారవంతం అవుతుందని అలాంటప్పుడు వేస్ట్ డీకంపోజర్ ద్రావణాన్ని వినియోగించడంవల్ల అక్కడ భూమి సారవంతం కావడంతోపాటు, భూమిలో నష్టపోయిన కర్బనసమ్మేళనాలు అభివృద్ధి చెందుతుందని తెలిపారు. వరికొయ్యలు తగులబెట్టడంతో భూమిలో ఉపయోగకరమైన సూక్ష్మ జీవులు చనిపోయి, భూమిలో తేమశాతం తగ్గుతుందని తెలియజేశారు. రైతులందరూ వరిపంట అవశేషాలను తగుబెట్టవద్దని, భూమిలో కలియదున్ని వేస్ డీకంపోజర్ ద్రావణం వినియోగిస్తే త్వరగా కుళ్లిపోయి భూమిసారవంతం అవుతుందని, సింగిల్ సూపర్‌పాస్ఫేట్ లేదా డీకంపోజర్ వంటి వాటిని ఉపయోగించి లాభపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు సాయిరాం, మానస, రైతులు పాల్గొన్నారు.

# పెన్షనర్లు సమాజానికి స్ఫూర్తి ప్రధాతలు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ప్రతి శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిలో సీనియర్ సిటిజన్స్‌కు ప్రత్యేక వైద్య శిబిరం**

**వారం రోజులలో కలెక్టరేట్ లో సీనియర్ సిటిజన్స్ కు ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు**

**ప్రతి నెలా సీనియర్ సిటిజన్స్ టాక్స్ తో నూతన ఉద్యోగులకు మార్గదర్శకం చేయాలి**

**జాతీయ పెన్షనర్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**




**ఖమ్మం, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

పెన్షనర్లు సమాజానికి స్ఫూర్తి ప్రదాతలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జాతీయ పెన్షనర్స్ డే సందర్భంగా స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పెన్షనర్స్ డే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..మా కుటుంబం నాలుగు తరాలుగా ప్రభుత్వం తరపున ప్రజలకు సేవ చేస్తున్నామని, పెన్షనర్లు సమాజానికి స్ఫూర్తి ప్రదాతలని, కష్టాలు ఉన్నప్పుడు, ఆపద సమయాల్లో పెద్దలు ఇచ్చే సలహాలతోనే వాటి నుంచి బయట పడతామని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా వేలాది మంది పడిన శ్రమ ఫలితంగా నేడు సమాజానికి ఒక చక్కటి వ్యవస్థ అందుబాటులో ఉందని అన్నారు. ఒక దరఖాస్తు మా దగ్గరికి వస్తుందంటే అది పరిష్కారమవుతుందని గతంలో అధికారులు చూపించిన నమ్మకం మాత్రమేనని అన్నారు. నేడు జరుగుతున్న అభివృద్ధి గత కొన్ని సంవత్సరాలుగా మీరు చేసిన కృషి ఫలితమేనని అన్నారు. జిల్లా ఆసుపత్రిలో పెన్షనర్లు, సీనియర్ సిటిజన్స్ కు వైద్య చికిత్స అందించేందుకు ప్రతి శుక్రవారం ప్రత్యేక విభాగం పని చేస్తుందని, సీనియర్ సిటిజన్స్ కు అవసరమైన ఐదు, ఆరు రకాల ప్రత్యేక వైద్యులు ఒకే చోట అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తారని, దీనిని వినియోగించుకోవాలని, ఈ సేవలపై విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ కోరారు. సీనియర్ సిటిజన్స్ కోసం జిల్లా కలెక్టరేట్ లో ర్యాంప్ పక్కన ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తున్నామని, కలెక్టరేట్ లో సీనియర్ సిటిజన్స్ కు ఏ శాఖతో పని ఉన్నప్పటికీ ఒకే దగ్గర దరఖాస్తులు తీసుకొని, వాటిని సంబంధిత శాఖలకు కేటాయించి పరిష్కారం అయ్యేలా చూస్తామని, వారం రోజుల వ్యవధిలో ఈ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని అన్నారు. పెన్షనర్స్, సీనియర్ సిటిజన్స్ కోసం అనువైన స్థలాన్ని ఎంపిక చేసి అప్పగించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. పెన్షనర్స్ అనుభవం ఉపయోగించుకునేందుకు ప్రతి నెలా కలెక్టరేట్ లో సీనియర్ సిటిజన్స్ టాక్ ఏర్పాటు చేస్తున్నామని, ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ వచ్చి నూతన ఉద్యోగులకు తమ అనుభవాలు అందించాలని కలెక్టర్ కోరారు. ముందుగా పెన్షనర్స్ తమ అభిప్రాయాలను తెలియజేసారు. అనంతరం జిల్లా కలెక్టర్ పెన్షనర్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. కళావతి బాయి, జిల్లా కోశాధికారి ఎస్విఎస్ నర్సింహా, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య, రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుబ్బయ్య, సబ్ ట్రెజరీ అధికారి మోదుగు వేలాద్రి , సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు వెలిగేటి చంద్రమోహన్, జిల్లా ఆరోగ్య అధికారి నారాయణమూర్తి, రిటైర్డ్ ఉద్యోగ సంఘ జిల్లా నాయకులు తాళ్లూరి వేణు , టి.జనార్ధన్ , సాంబశివరావు, దుర్గాదేవి, రఘుపతి రెడ్డి, కాజా ముయుద్దీన్, ఎస్.పూర్ణచంద్రావు, సి.బాబురావు, టి.జగన్మోహన్రావు, ఎం.సత్య నారాయణ, ఎన్.కృష్ణమోహన్, వి.బాబురావు, ఆర్.వెంకటనారాయణ, రమేష్, రాధాకృష్ణ, హనుమంతరావు, కృష్ణమూర్తి , ఆదినారాయణ , బసవరావు , బాబురావు , ఎం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఖాళీ పోస్టుల భర్తీకి త్వరలో కౌన్సిలింగ్

**ఖమ్మం డిసెంబర్ 17 ప్రభాత వార్త:**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖచే ఫిబ్రవరి నెలలో 2 న వివిధ ఉద్యోగాల నియామకం కొరకు ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం కొన్ని క్యాడర్ పోస్టులు నింపుటకు సన్నాహాలు చేస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. కళావతి బాయి తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులు అనుసరించి వాటిలో (1) జిల్లా ఎపిడిమియాలజిస్ట్ (మల్టీ జోనల్ క్యాడర్), (2) జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ (జోనల్ క్యాడర్), (3) టి.బి హెల్త్ విజిటర్ (డిస్ట్రిక్ట్ క్యాడర్)గా ఉన్నాయని అభ్యర్థులు గమనించ గలరని అన్నారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం త్వరలో అభ్యర్థులకు కౌన్సిలింగ్ జరిపి పై నియామకాలు చేస్తామని ఆమె ఒక ప్రకటనలో తెలియచేసారు.

# మార్కెట్ పీఠంపై “నువ్వా నేనా

**ఇర్పా కుటుంబాల మధ్య పదవి పోరు**

**అబ్బాయి కొడుకుల మధ్య పోటాపోటీ**

**చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కోసం పైరవీలు**

**వర్గపోరులో పదవి ఎవరికి వరించేనో....**

**అనుచరుల కోసం తెల్ల వర్సెస్ పొదెంగా మారిన వార్**

**ఈ దఫా వెంకటాపురం మండలానికి పదవి ఇవ్వాలని బాలసాని సైతం ప్రయత్నాలు**

**మంత్రులను ప్రశన్నం చేసుకునే పనిలో నేతలు**

**త్వరలో తేలనున్న భవితవ్యం..**

**చర్ల, ప్రభాతవార్త**

చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కోసం అధికార పార్టీలో రాజకీయ పైరవీలు తారస్థాయికి చేరాయి. ఎంఎల్ ఏ తెల్లం వెంకట్రావు తమ వర్గానికి చెందిన వారికే పదవి దక్కాలని ప్రయత్నాలు ముమ్మరం చెయ్యాగా పొదెం వీరయ్య వర్గం నేతలు సైతం తమ అనుచరుడికే పదవి కేటాయించాలని పట్టుబడుతుండగా మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి తెల్లం వర్సెస్ పొదెంగా మారింది. మారో వైపు మాజీ ఎంఎల్ సీ బాలసాని సైతం తన మండలానికే మార్కెట్ కమిటీ చైర్మన్ కేటాయించాలని తన కున్న రాజకీయ అనుభవంతో చక్రం తిప్పే పనిలో ఉన్నారు. ఈ ముక్కోణపు పోటీలో చర్ల మార్కెట్ చైర్మన్ పీఠం ఏవరిని వరిస్తుందా అని రాజకీయ నేతల్లో అసక్తిని రేకెత్తిస్తుంది.. చర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చర్ల వెంకటాపురం వాజేడు మండలాల పరిధిలో విస్తరించి ఉంది. ఏజన్సీ ప్రాంతం కావడంతో ఇక్కడ ఉన్న ఆదివాసీ చట్టాల ప్రకారం ప్రభుత్వం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవితో పాటు పాలక మండలి సభ్యులను గిరిజనులకే కేటాయించింది. ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ పదవి కోసం పలువురు గిరిజనులు పోటీ పడుతున్నారు. గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో ఆ పార్టీ నుండి మార్కెట్ కమిటీ చైర్మన్ గా వాజేడు మండలానికి చెందిన బోదెబొయిన బుచ్చయ్య పదవిలో కొనసాగారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో చైర్మన్ పదివి కోసం ఆ పార్టీలోని గిరిజన నేతల్లో పోటీ తీవ్రతరం అయ్యింది..ప్రధానంగా మాజీ ఎంఎల్ ఏ అటవిశాఖ అభివృద్ధి శాఖ చైర్మన్ డిసిసి అద్యక్షుడు పొదెం వీరయ్య వర్గానికి ప్రస్తుత ఎంఎల్ ఏ తెల్లం వెంకట్రావు వర్గాల నడుమ తీవ్రపోటీ నెలకొంది. తమ తమ వర్గానికి చెందిన వారికే చైర్మన్ పదవి ఇప్పించేందుకు తీవ్రపోటీ పడుతున్నారు. పొదెం డిప్యూటీ సిఎం బట్టి ద్వారా తన అనుచరగణంలోని ఇర్పా శ్రీను కి పదవి ఇప్పించేందుకు కృషిచేస్తుండగా తెల్లం సైతం ఇటీవల బిఆర్ఎస్ కు గుడ్ బై చెప్పి కాంగ్రెస్ లో చేరిన ఇర్పా వసంత్ కు పదవి ఇప్పంచేందుకు మంత్రి పొంగులేటి ద్వారా ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లు తెలిసింది. మరోవైపు మాజీ ఎంఎల్ సీ బాలసాని లక్ష్మీ నారాయణ సైతం వెంకటాపురం మాజీ జడ్ పీ టి సీ పాయం రమణకు ఇప్పించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల ద్వారా ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. జిల్లాలోని ముగ్గురు మంత్రుల అనుచరులు ఎవరికివారే తమ వారికి పదవి ఇప్పించేందుకు తీవ్ర కృషిచేస్తుండగా కాంగ్రెస్ లో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి రూపంలో మారోసారి వర్గపోరూ బహిర్గతం అయ్యింది...మార్కెట్ పీఠం పై నువ్వా నీనామార్కెట్ కమిటీ చైర్మన్ పీఠం పై నువ్వా నీనా అని ఒకే కుటుంబ సభ్యుల మధ్య



రాజకీయ వేడి రేగింది. మండల పరిధిలోని సి,కత్తిగూడెం పంచాయితీ పరిధిలోని జిపి పల్లి గ్రామానికి చెందిన ఇర్పా శ్రీను ఇర్పా వసంత్ లు ఒకే కుటుంబానికి చెందిన వారు కాగా ఓ కుటుంబానికి చెందిన ఇర్పా శ్రీను కాంగ్రెస్ లో ఉండగా మరోకరు బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నారు. ఇరు కుటుంబాల మధ్య రాజకీయంగా ఒకరంటే ఒకరికి పడదు. ఆది నుండి ఇరు కుటుంబాల మధ్య ఆదిపత్య పొరు నడుస్తుంది. అయితే ఇటీవల బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఇర్పా వసంత్ ఆ పార్టీని వీడి ఎంఎల్ ఏ తెల్లం వెంకట్రావు ఆద్వర్యంలో మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరి మార్కెట్ చైర్మన్ పదవి పై కన్నేసారు. దీంతో అప్పటి వరకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి తననే వరిస్తుందని ఆశించిన బాబాయికి అబ్బాయి రూపంలో అడ్డుతగులుతుండటంతో ఇరువురి మధ్య బాబాయి అబ్బాయి మధ్య పొటీగా మారి వారి మధ్య దూరాన్ని మరింత పెంచింది. అయితే ఆది నుండి కాంగ్రెస్ పార్టీనే నమ్ముకొని ఉన్న ఇర్పా శ్రీను కే మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇప్పించేందుకు పార్టీ సీనియర్ నేత పిసిసి సభ్యులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లపు దుర్గా ప్రసాద్ పార్టీలో సీనియర్ నాయకులు పొదెం వీరయ్య ద్వారా కృషిచేస్తుండగా బిఆర్ఎస్ లో ఉండగా అసెంబ్లీ ఎన్నికల్లో తన గెలుపునకు కృషిచేసి ప్రస్తుతం తన వర్గం ఉంటున్న వారికి చైర్మన్ పదవి ఇప్పిస్తే తన వారికి న్యాయం చేసినట్లు అవుతుందని ఎంఎల్ ఏ ఆలోచన ఇప్పటికే తనని సంప్రదించిన నాయకులకు తప్పకుండా మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇప్పించేందుకు కృషిచేస్తానని అన్నట్లు ఆయన్ని కలిసిన కొందరు నేతలు ప్రస్తావించడం గమనార్హం. మరోవైపు మాజీ ఎంఎల్ సీ బాలసాని సైతం వెంకటాపురం మాజీ జడ్ పిటీసి పాయం రమణ కు ఇప్పించాలని తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. అయితే గత పదేళ్ల అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో వాజేడు మండలానికి సీటు కేటాయించారు కనుక ఈ ధఫా చర్ల మండలానికే కేటాయించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. మరోవైపు భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎంఎల్ ఏ సోదరి తెల్లం సీతమ్మ కు ఆయన ఇప్పించుకున్నారు కనుక మార్కెట్ కమిటి చైర్మన్ పదమి తమ వర్గానికి చెందిన వారికే ఇవ్వాలని పొదెం వర్గం పట్టుపడుతున్నారు. దాదాపు తమ వర్గానికి చెందిన ఇర్పా శ్రీను ఖాయం అయ్యింది అనుకున్న సమయంలో ఎంఎల్ ఏ వర్గం అడ్డ పడటంతో చర్ల మండల కాంగ్రెస్ లో తెల్లం వర్సెస్ పొదెం వర్గాల నడుమ పొరు రసవత్తరంగా మారింది. మార్కెట్ చైర్మన్ పదవి కోసం జిల్లాలోని ముగ్గరు మంత్రులను ప్రసన్నం చేసుకొనే పనిలో ఆయా వర్గాలకు చెందిన నాయకులు విశృత కృషిచేస్తున్నారు. ఈ క్రమంలో వారి మధ్య రాజకీయ వైరుద్యం మరింత పెరిగినట్లు అయ్యింది. తాజా రాజకీయ పరిస్థితుల నేపద్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కోసం నువ్వా నీనా అన్నరీతిలో ఇరువర్గాల మధ్య నడుస్తున్న ఆదిపత్య పొరులో విజయం ఎవరిని వరించేనో త్వరలో తేలనుంది.

# అనంతారంలో హెల్త్ క్యాంపు - రక్త నమూనాల సేకరణ

**జూలూరుపాడు, - ప్రభాతవార్త:**
మండల పరిధిలోని అనంతారం గ్రామంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఎక్కువగా పెరగడం వలన వయసుతో సంబంధం లేకుండానే కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఎక్కువ అవ్వడం వలన మంగళవారం హెల్త్ క్యాంప్ నిర్వ హించారు కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఎక్కువ అవ్వడానికి గల కారణాలు గురించి తెలుసుకొని రక్తపు నమ్మునాలు సేకరించి కిడ్నీ పరీక్షలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కిడ్నీ బాధితులు ఎక్కువ పెరగడానికి కారణాలు మొదటిది జన్యు లోపాలు రెండోవది మన త్రాగే నీరులో క్లోరైడ్ ఫ్లోరైడ్ భారమూలకాలైనటువంటి లీడ్ లిథియం వంటి వాటి గురించి నీటి నమూనాలను సేకరించి వాటిలో ఎటువంటి కలుషితమైనటువంటి నీరు లేదని నిర్ధారించడం జరిగింది. అదేవిధంగా మూడవ సమస్య ప్రజల జీవన విధానము జీవనశైలి ఆహారపు అలవాట్లు మద్యం ఎక్కువగా సేవించడం మాంసం ఎక్కువగా తినడం కొలెస్ట్రాల్ ఎక్కువగా తీసుకోవడం బేకరీ, జంక్ ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం వంటి వాటి గురించి కిడ్నీ సమస్యలు ఎక్కువ అయ్యే అవకాశం ఉంది. నాలుగవ కారణమైనటువంటి ఆర్ఎంపీలు పీఎంపీలు అధిక మోతాదులో బ్రాడీస్పెక్ట్రం యాంటీబయోటిక్స్ రెండు మూడు డోసులు ఒకేరోజు సిఫారసు చేయడము. పెయిన్ కిల్లర్స్ స్థిరైడ్స్ అధికంగా ఇవ్వడం వలన కిడ్నీ సమస్యలు వయసుతో సంబంధం లేకుండా ఎక్కువ అయ్యే ఎటువంటి ప్రమాదం ఉంది. ఈ కారణముల వలన కిడ్నీ వ్యాధిగ్రస్తులు కిడ్నీ బారిన పడకుండా వారికి కళాజాతల ద్వారా అవగాహన కల్పించారు అదేవిధంగా రక్తపు నమూనాలను సేకరించి కిడ్నీకి సంబంధిత రక్త పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ సుకృత,మండల రెవెన్యూ అధికారి ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, ఎంపీవో తులసి రామ్, సిహెచ్ రామకృష్ణ హెల్త్ సూపర్వైజర్ రత్నకుమార్, ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు

## రైతన్నలపై అక్రమ కేసులు ఎత్తివేసి విడుదల చేయాలి

### అంబేద్కర్ కు వినతిపత్రం ఇచ్చిన బీఆర్ఎస్ నాయకులు



**సత్తుపల్లి డిసెంబర్ 17 ప్రభాతవార్త**
లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆదేశానుసారం బీఆర్ఎస్ సత్తుపల్లి పట్టణ, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం వినతిపత్రంఅందించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సి పల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమ, పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, మండల నాయకులు, దొడ్డా శంకర్రావు, శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, వీరపనేని బాబి,డీసీసీబీ డైరెక్టర్ మోదుగు పుల్లారావు, కోటగిరి సుధాకర్ ,పట్టణ ప్రధాన కార్యదర్శి మల్లూరి అంకం రాజు, కౌన్సి లర్లు అద్దంకి అనిల్, చాంద్ పాషా, గండ్ర రఘు, సూరిబాబు, నరకుళ్ళ శ్రీనివాసరావు, మేకల నరసింహారావు, అబ్దుల్లా, ఆనందరావు, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, మిద్దె శ్రీను, మాధురి మధు, వెదుళ్ళ నాగు, చంటి, బెల్లంకొండ రాము, గాదె సురేష్, మరికంటి శ్రీనివాసరావు, ప్రసాద్, పుచ్చకాయల వెంకటేశ్వరరావు, యాసం రాంబాబు, జొన్నలగడ్డ విజయ్ కృష్ణ, వీసంపల్లి వెంకటేశ్వరరావు, చింతల సురేందర్ రెడ్డి, తుంబూరు దామోదర్ రెడ్డి, బేతిరెడ్డి సత్యనారాయణరెడ్డి, మందపాటి చెన్నారెడ్డి, కొత్తూరు పురుషోత్తమరావు, వినుకొండ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్ లను బలోపేతం చేయాలి

**టేకులపల్లి, ప్రభాతవా ర్త**



పిఓడబ్ల్యు, పివైఎల్ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని టేకులపల్లి మండలం సులానగర్ లో ప్రభుత్వ ఆసుపత్రుని బలోపేతం చేయాలని, ప్రైవేటు కార్పోరేట్ ఆసుపత్రుల దోపిడిని అరికట్టాలని తదితర డిమాండ్లతో కూడిన పోస్టర్లను ఆవిష్కరణ చేశారు. ఆసుపత్రిని సందర్శించి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా పివైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ అజయ్, తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి చంద్ర అరుణ, పిఓడబ్ల్యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు యదలపల్లి సావిత్రిలు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రిలలో సరిపోను మందులు సరఫరా చేయాలని, ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని అనవసరమైన ఆపరేషన్లు, అనవసరమైన టెస్టులను ప్రభుత్వం నియంత్రించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపట్టామని వారన్నారు.ప్రజా ఆరోగ్యం పేరుతో అధికారంలోకి వచ్చిన పాలకులు పేద, మధ్యతరగతి ప్రజలు వైద్యం అందక ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేయడంలో ఘోరంగా విఫలం అవుతున్నారని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్షులు దారావత్ దేవా, జిల్లా సహాయ కార్యదర్శి పూనేం మంగయ్య, ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యు జిల్లా నాయకురాలు కోరం ముత్తక్క తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కామేపల్లిలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన

### లగచర్ల రైతులను కాపాడాలని డిమాండ్



**కామేపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త:**
లగచర్ల రైతులను కాపాడాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రమైన కామేపల్లిలో భారత రాజ్యాంగనిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ముందు నిరసన వ్యక్తం చేశారు.అనంతరం విగ్రహం వద్ద వినతిపత్రం ఉంచారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నేతలు అంతోటి అచ్చయ్య, మల్లెంపాటి శ్రీనివాసరావు, మూడు కృష్ణ ప్రసాద్ నాయక్,సామా మోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పేద దళిత గిరిజన రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు.లగచర్లలో పేద రైతుల భూములను బలవంతంగా లాక్కునేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుందని



విమర్శించారు.ఒకసారి ఫార్మా విలేజ్ అని మరోసారి ఇండస్ట్రియల్ కారిడార్ అని మాయమాటలు చెబుతూ ఆ రైతుల భూములను లాక్కొని వారిని వీధిన పడేసేందుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని వారిని జైలు నుంచి సత్వరమే విడుదల చేయాలని అంబేద్కర్ విగ్రహానికి నివేదించారు.ఈ నిరసన కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు కాట్రాల రాంబాబు, చిప్పలపల్లి శ్రీనివాసరావు,అజ్మీరా రాజునాయక్,గండమాల చందర్‌రావు, ఆదూరి ప్రసాద్, మాజీ సర్పంచ్ బీమా,పులసం జ్యోతి,కొనకంచి శంకర్‌రావు,చిప్పలపల్లి పుల్లయ్య,మేదర శ్రీనివాసరావు,హేమ్లా నాయక్.దీవెల నరసింహారావు,బత్తుల పుల్లయ్య,ఎండి జావీద్,ముత్యం రామకృష్ణ,మంచాల వెంకన్న,సంతోష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### రాష్ట్ర నేత జివి నాగమల్లేశ్వరరావు డిమాండ్

**కామేపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త:**



రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని యుటీఎఫ్ రాష్ట్ర నాయకులు జివి నాగమల్లేశ్వరరావు డిమాండ్ చేశారు.వ ంగళవారం ఆ సంఘం మండల కమిటీ సమావేశం కావే ుపల్లి హైస్కూల్లో జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞపి చేశారు.నల్గొండలో ఈ నెల 27,28,29న నల్గొండలో జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో మండల అధ్యక్ష కార్యదర్శులు నల్లమోతు శ్రీనివాసరావు, జక్కుల వెంకటేశ్వర్లు,యం.నరసింహారావు,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.